జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | సంపుటి : 1 | సంచిక : 56 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జనగణనలో 33 ప్రశ్నలు

- రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం
- జనగణనలో భాగంగా తొలుత హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్
- యజమానితో పాటు ఇంటి సమాచారం సేకరణ
- ఇల్లు నిర్మించిన తీరు, గదుల వివరాలు చెప్పాలి
- కార్లు, మోటార్ సైకిళ్ల వివరాలూ వెల్లడించాలి



హైదరాబాద్

జనగణన--2027 తొలివిడతకు సంబంధించిన ప్రశ్నావళిని రాష్ట్ర మంత్రివర్గం సోమవారం ఆమోదించింది. 33 ప్రశ్నలతో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సాధారణంగా వేసవి సెలవుల సమయంలో దీన్ని నిర్వహిస్తారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా జనగణన ప్రక్రియను నిర్వహిస్తోంది. రాష్ట్రాల వారీగా జనగణన విభాగం సంచాలకులు దీనిని పర్యవేక్షిస్తారు. తొలి విడత జరిగే - మిగతా 2లో



## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రహార్

- కీలక విధానాన్ని ప్రకటించిన కేంద్రం
- బహుముఖ వ్యూహాన్ని అవలంబిస్తూ ఉగ్రవాదం పట్ల ఏమాత్రం సహనం వహించరాదన్నది ఈ విధానంలోని ప్రధాన అంశం
- "భారత్ ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతీయతకూ, నాగరికతకూ ముడిపెట్టదు
- ఉగ్రవాదం ప్రకటిత, అప్రకటిత లక్ష్యాలు ఏవైనా భారత్ ఎల్లవేళలా దాన్ని నిర్ద్వంద్వంగా ఖండిస్తూనే ఉంది'

# బీజేపీ కుట్రలను సాగనీయం

- దేశాన్ని అనేక రుగ్మతలు పట్టి పీడిస్తున్నాయి
- రాహుల్ ప్రధాని అయితేనే వీటికి పరిష్కారం లభిస్తుంది: డిప్యూటీ సీఎం భట్టి
- దేశాన్ని అనేక రుగ్మతలు పట్టి పీడిస్తున్నాయి
- బీజేపీ ప్రభుత్వం దీనికి ఆజ్యం పోస్తోంది



వికారాబాద్

రాజ్యాంగ మార్పు, కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటూ బీజేపీ చేస్తున్న కుట్రలను సాగనీయబోమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వికారాబాద్‌లోని అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో కొనసాగుతున్న తెలంగాణ, ఏపీ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సోమవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే వరకూ ఇరు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. కులవివక్షను సమర్ధవంతంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. తాను సైతం వివక్షను ఎదుర్కొన్నానని తెలిపారు. దేశాన్ని అనేక రుగ్మతలు పట్టి పీడిస్తున్నాయని, బీజేపీ ప్రభుత్వం దీనికి ఆజ్యం పోస్తోందని తెలిపారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే వీటన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ - మిగతా 2లో

# 'తేజస్' తగ్గిపోయిందా!

- జెట్లను తాత్కాలికంగా పక్కన పెట్టిన వాయుసేన?
- ప్రమాదం నేపథ్యంలో నిర్ణయం!
- సాంకేతిక సమస్యే: హెచ్‌ఏఎల్






## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న ఎన్నికల నగారా
- ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం



## బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

- ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ
- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు

# ఉద్యోగులకు తీపి కబురు

- రూ.1.20 కోట్ల ప్రమాద బీమా.. పెన్షనర్లకూ వర్తింపు
- సహజ మరణానికి 60 ఏళ్ల వరకూ రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్
- రూ.1,056 కోట్లతో ఉద్యోగుల ఆరోగ్య పథకం
- ప్రభుత్వ అధీనంలోకి మెట్రో రైలు.. హైదరాబాద్‌కు వరాలు
- మార్చి 16 నుంచి అసెంబ్లీ సమావేశాలు.. 20న బడ్జెట్
- మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనుదారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం తీపి కబురు ప్రకటించింది. ఆదర్శవంతమైన రెండు కొత్త పథకాలు అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను వర్తింపజేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,056 కోట్ల మూలనిధితో ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇందులో 652 గుర్తింపు పొందిన ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలను పొందే వెసులుబాటు కల్పించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. సుమారు 5 గంటలకు పైగా జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మీడియా సమావేశంలో ఈ వివరాలను మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మార్చి 16 నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 16న ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం, 20న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారని మంత్రి వివరించారు. - మిగతా 2లో

# మార్చిలోగా ప్రభుత్వం చేతికి మెట్రో

- ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణ సమీకరణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో ఫేజ్–2
- మెట్రోరైలు స్వాధీనం కోసం ప్రభుత్వం సీఎస్ ఆధ్వర్యంలో కార్యదర్శుల కమిటీ

హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) నుంచి పూర్తిగా ప్రభుత్వ పరిధిలోకి రానుంది. ఎల్అండ్‌టీ సంస్థకు ఇవ్వాల్సిన మొత్తాన్ని చెల్లించి, మార్చిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసే బాధ్యతను ప్రభుత్వం కార్యదర్శుల కమిటీకి అప్పగించింది. ఈ స్వాధీనానికి అవసరమైన రుణాన్ని సమకూర్చేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) ముందుకు వచ్చింది. ఈ నెల 27 నాటికి రుణ నిబంధనలు వెల్లడించనుంది. స్వాధీన ప్రక్రియ కొనసాగిస్తూ.. మెట్రోరైలు ఫేజ్–2ఏ, 2బీ మంజూరు కోసం కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖతో రాష్ట్ర పురపాలకశాఖ చర్చలు జరిపి ఆమోదం తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం సూచించింది. మెట్రోరైలు నిర్వహిస్తున్న కియోలిస్ - మిగతా 2లో



# ఉద్యోగులకు తీపి కబురు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులపై భారం లేకుండా ప్రమాద బీమా
"దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు ప్రమాద బీమా పథకం అమలు చేయనున్నాం. ఉద్యోగుల నుంచి ఒక్క రూపాయి ప్రీమియం కూడా తీసుకోవడం లేదు. ప్రభుత్వం తొలుత సింగరేణి, ట్రాన్స్‌కోలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసింది. ఒకవేళ ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే రూ.1.2 కోట్ల పరిహారం అందుతుంది. సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. వీరితో పాటు 2.38 లక్షల మంది పెన్షనర్లున్నారు. మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా వర్తిస్తుంది. అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా బ్యాంకర్ల ద్వారా బీమా అమలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇటీవల ఉద్యోగులు, పెన్షనర్లు సరైన సమయంలో వారికి రావాల్సిన బెనిఫిట్స్‌ను పొందలేకపోవడంతో జరిగిన కొన్ని దుర్ఘటనలపై కూడా క్యాబినెట్ చర్చించింది. భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని నిర్ణయించింది.

**మరికొన్ని కీలక నిర్ణయాలు**

వైద్య ఆరోగ్య శాఖలో కీలక సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో వివిధ విభాగాల పరిధిలోని అన్ని ఆసుపత్రుల నిర్వహణ సమర్థంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చర్చించింది. అవసరమైన కొత్త విధానాలపై అధ్యయనం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో.. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డిని కమిటీలో నియమించి వారి సలహాలు సూచనలు తీసుకుంటారు. ఆసుపత్రుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు.. ఆసుపత్రుల్లో మెడికల్ సర్వీసెస్‌ను, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌ను.. వేరుగా విభజించే ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదించింది.

రంగారెడ్డి జిల్లా కోహెడలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ పార్కు ఏర్పాటు చేయాలని .. అందుకు అవసరమైన 223.09 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయించాలని నిర్ణయించింది.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పండ్ల మార్కెట్ ఏర్పాటుకు టీజీ హౌసింగ్ బోర్డు అధీనంలోని 239 ఎకరాలను వ్యవసాయ మార్కెటింగ్ విభాగానికి బదలాయింపు.

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం గుమ్మడూరులో జేఎన్టీయూ ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ కాలేజీకి 70 ఎకరాలు, శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్లో 36 ఎకరాలను కేటాయించింది.

నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 21 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి భూములు.

హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాలను రక్షణ శాఖ నుంచి తీసుకున్నందున.. అందుకు సమాన విలువైన భూములను రక్షణ శాఖకు కాప్రా మండలంలో 153 ఎకరాలు కేటాయించేందుకు ఆమోదం.

భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల భూమిని రాష్ట్ర క్యాబినెట్ కేటాయించింది.

తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం నిర్మాణానికి ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురంలో 20 ఎకరాలు కేటాయించింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి 3.12 ఎకరాలను దేవాదాయ శాఖకు కేటాయించింది.

క్యూర్ ఏరియాలో డబుల్ బెడ్రూం ఇళ్ల దగ్గర నిర్మించిన షాపులను వేలం వేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులను రాబట్టుకోవడానికి ప్రయత్నించాలని చర్చించింది.

క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యూవబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించింది.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన(సెన్సస్)ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇళ్ల గణనను రాష్ట్రంలో మే 11న ప్రారంభించి.. జూన్ 9 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు సీఎస్ రామకృష్ణారావు చెప్పారు. రాష్ట్రంలో ఎన్యూమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు కలిపి మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. రెండో దశ జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో చేపడతారు.

వైద్యఆరోగ్యశాఖలో 434 పోస్టుల మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు చేసిన 14 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఒక్కోదానికి 31 చొప్పున పోస్టులున్నాయి. వైద్యఆరోగ్య నియామక మండలి భర్తీ చేయనుంది. వీటితో పాటు జలమండలికి 130 పోస్టులు మంజూరు చేసింది. ఇందులో మేనేజర్, ఇంజినీర్ పోస్టులున్నాయి. వీటిని టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తారు.

పారా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చింది. ఎక్సైజ్‌శాఖలో దీప్తికి ఉద్యోగం ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

లెజిస్లేటివ్ సెక్రటేరియట్ విభాగంలో 9 రెగ్యులర్ పోస్టులను మంజూరు చేసింది. రాష్ట్రంలో 27 డివిజనల్ ఎకౌంట్స్ అధికారుల గ్రేడ్-2 పోస్టులను గ్రేడ్-1కు ఉన్నతీకరించింది.

జీహెచ్ఎంసీ యాక్టుకు, క్యూర్ ఏరియా పరిధిలో అవుట్ డోర్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీని మంత్రిమండలి ఆమోదించింది.

ధాన్యం కొనుగోలు కోసం రూ.22,700 కోట్ల అదనపు రుణాన్ని పొందడానికి క్యాబినెట్ ఆమోదించింది. దొడ్డు బియ్యం అమ్మకానికి ప్రస్తుతమున్న రేటును 10 శాతం తగ్గించింది. రూ.24 నుంచి రూ.21.6కు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

ప్రతి ఉద్యోగికీ డిజిటల్ హెల్త్ కార్డు
దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్న మరో కోరికను రాష్ట్ర మంత్రివర్గం నెరవేర్చింది. ఉద్యోగుల నగదు రహిత ఆరోగ్య పథకాన్ని(ఈహెచ్ఎస్) అమలు చేయాలని నిర్ణయించింది. 3.56 లక్షల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుంది. ఇకపై ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు.. 652 ఎంప్యానెల్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం 1,998 వ్యాధులకు వైద్య చికిత్సలు అందిస్తారు. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డ్ అందిస్తారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం తమ వాటాగా చెల్లిస్తారు. అంతే సమాన వాటాను మ్యాచింగ్‌గా ప్రభుత్వం చెల్లిస్తుంది. ఏడాదికి ఉద్యోగులు రూ.528 కోట్లు చెల్లిస్తే.. ప్రభుత్వం కూడా రూ.528 కోట్లు ఇస్తుంది. మొత్తం రూ.1,056 కోట్లతో క్యాష్‌లెస్ ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ అమలు చేస్తాం.

# ఏఐ గుప్పిట్లోకి కోచింగ్ మాడ్యూల్

హైదరాబాద్

జాతీయ ఇంజనీరింగ్, మెడికల్ వంటి కీలకమైన కోచింగ్‌నూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావితం చేయబోతోంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు దీనిపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రముఖ బిజినెస్ కన్సల్టెన్సీ ఇన్ఫీనియం సంస్థ ఇలాంటి అంశాలపై అధ్యయనం చేసి ఇటీవల మార్కెట్ రీసెర్చ్ నివేదికను వెల్లడించింది. మారుతున్న ట్రెండ్‌కు అనుకూలంగా కోచింగ్ విధానాలను ఏఐతో ఆధునీకరించాలని భావిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థల తోడ్పాటును ఆన్‌లైన్ కోచింగ్ కేంద్రాలు ఇప్పటికే తీసుకున్నాయి. నీట్, జేఈఈ రాసే విద్యార్థుల్లో 80 శాతం మంది కోచింగ్‌పైనే ఆధార పడుతున్నారు. 2022 వరకూ కోచింగ్ కేంద్రాల వ్యాపారం దేశవ్యాప్తంగా రూ. 58 వేల కోట్లు ఉంది. 2025 నాటికి ఇది రూ.70 వేల కోట్లకు చేరింది. 2028 నాటికి రూ. 1.38 లక్షల కోట్లకు చేరుతుందని ఈ సంస్థ అంచనా వేసింది. అయితే, ఏఐ ఆధారిత మాడ్యూల్స్‌ను జోడించడం వల్ల ఇది 2028 నాటికి 2.5 లక్షల కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే కోచింగ్ కేంద్రాలు మార్కెట్లో పబ్లిసిటీకి ఏటా రూ.150 కోట్లకుపైగానే ఖర్చు పెడుతున్నాయి.

**ఈ లాంగ్వేజ్ కీలకం**

పైథాన్ లాంగ్వేజ్ ఆధారంగా ప్రోగ్రామింగ్ చేస్తున్నారు. నీట్, జేఈఈ వంటి వాటిల్లో అనలైటిక్స్, స్టూడెంట్ ప్రొఫైలింగ్, అనుమానాల నివృత్తి చేసే బాట్స్ మొత్తం ఏఐతోనే పనిచేస్తాయి. ఇవి ప్రశ్నల్లో ఉన్న కఠినత్వం, వాటి పరిష్కారం, మాక్ టెస్టుల నిర్వహణ, విద్యార్థి వ్యక్తిగత స్టడీ ప్లాన్ రూపొందిస్తాయి. లైవ్ డాష్‌బోర్డ్, ఏఐ చాట్‌బాట్‌లను రూపొందిస్తున్నారు. ర్యాంక్ ప్రిడిక్షన్ ద్వారా సీటు ఎక్కడ వస్తుందనే కౌన్సెలింగ్ ప్లానింగ్ కూడా ఉంటుంది. న్యూరల్ నెట్‌వర్క్, అటెన్షన్ మాడ్యూల్స్ ప్రిపరేషన్ స్థాయిని పెంచేలా ప్రోగ్రామ్ చేస్తున్నారు. కెమికల్ ఎడ్యుకేషన్ పార్సింగ్, ఆర్గానిక్ రియాక్షన్ స్వీకెన్స్ అనాలసిస్ ఏఐ అందిస్తుంది. సింబాలిక్ రీజనింగ్, ఇంటిగ్రేషన్, డిఫరెన్షియేషన్ లాజిక్, వెక్టార్ అండ్ మ్యాట్రిక్స్ ఇంటర్‌ప్రిటేషన్ వంటి మ్యాథ్స్ ఆధారిత ప్రోగ్రామింగ్‌లోనూ ఏఐ కీలక పాత్ర పోషించబోతోంది.

**ఒత్తిడి పెరుగుతుందా? తగ్గుతుందా?**

కోచింగ్ కేంద్రాలు ఏఐ మాడ్యూల్స్‌ను అనుసరిస్తున్నాయి. అయితే, దీనిపై ముందుగా విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ఇందుకు అవసరమైన ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలి. దేశంలోని



78 శాతం కోచింగ్ కేంద్రాల్లో కనీస నాణ్యత ప్రమాణాలు లేవని కేంద్ర విద్యాశాఖ గుర్తించింది. ఫలితంగా జేఈఈ, నీట్‌లో వివిధ రూపాల్లో ప్రశ్నలు వస్తే విద్యార్థులు సమాధానం ఇవ్వలేపోతున్నారు. ఈ దశలో ఏఐ మాడ్యూల్స్ కోచింగ్ తీసుకునే విద్యార్థులకు మానసిక ఒత్తిడి వస్తుందని నిపుణులు అంటున్నారు. జేఈఈ మెయిన్స్‌కు ఏటా 13 లక్షల మంది, నీట్‌కు 22 లక్షల మంది పోటీపడుతున్నారు.

కోచింగ్ కేంద్రాలు ర్యాంకులు సాధించే మెరిట్ విద్యార్థులను విడగొట్టి క్లాసులు నిర్వహిస్తాయి. వీళ్లు 20 శాతమే ఉంటున్నారు. మిగతా వాళ్లను నాణ్యత లేని ఫ్యాకల్టీతో కాలం వెళ్లదీస్తున్నాయి. ర్యాంకులు రాని విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేషనల్ క్రైం రికార్డు బ్యూరో లెక్కల ప్రకారం 2013లో 8,423 మంది విద్యార్థులు ఆత్మహ్యలు చేసుకుంటే, 2022 నాటికి ఈ సంఖ్య 13,044కు పెరిగింది. 2025 నాటికి ఇది 13 శాతం పెరిగినట్టు అంచనా వేసింది. ఈ పరిస్థితికి వెళ్లకుండా ఆన్‌లైన్ కేంద్రాలపై నియంత్రణ అవసరమని ఐఐటీ--బాంబే అధ్యాపకుడు నీలం త్రివిక్రమ్ సూచించారు.

**కేంద్ర కమిటీ అధ్యయనం**

జేఈఈ, నీట్ కోచింగ్ కేంద్రాల పనితీరుపై కేంద్ర విద్యాశాఖ గత ఏడాది కమిటీ వేసింది. కేంద్ర ఉన్నత విద్య కార్యదర్శి వినీత్ జోషి చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో సీబీఎస్ఈ చైర్మన్, పాఠశాల ఉన్నత విద్య విభాగాల సంయుక్త కార్యదర్శులు, ఐఐటీ, ఎన్ఐటీ, ఎన్సీఈఆర్టీ ప్రతినిధులు, కేంద్రీయ--నవోదయ విద్యాలయాలు, ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపల్‌ను ఇందులో సభ్యులుగా చేర్చింది. కోచింగ్‌తో పనిలేకుండా పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలనే కోణంలో పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇవ్వాలి. ప్రైవేటు కోచింగ్ కేంద్రాల పబ్లిసిటీ, నాణ్యత ప్రమాణాలను ఈ కమిటీ పరిశీలించాలి. పాఠశాల విద్యలో లోపాలు, క్రిటికల్ థింకింగ్ విధానాలు, స్కూల్ విద్య నుంచే పోటీ పరీక్షల సన్నద్ధత, కాలేజీల్లో కెరీర్ గైడెన్స్, ఒత్తిడి లేని సిలబస్ తీసుకురావడంపై కమిటీ అధ్యయనం చేయనుంది. ఇప్పుడు ఏఐ పాత్ర పెరుగుతుండటంతో మరింత లోతుగా అధ్యయనం చేయాలని భావిస్తోంది.

**నిఘా అవసరం... రాష్ట్రానికి మండలి నివేదిక**

ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై సరైన నియంత్రణ ఉండాలన్నది రాష్ట్ర ఉన్నత విద్యామండలి అభిప్రాయం. ఈ మేరకు మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి గతంలోనే ప్రభుత్వానికి ఓ నివేదిక అందించారు. ఉన్నత విద్యలో తృతీయ పక్షం జోక్యం వల్ల నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. అకడమిక్ పాఠాల వల్ల ఒత్తిడి లేకుండా పోటీ పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధిస్తారని, ఆన్‌లైన్ వేదికలు, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ పాదర్శకంగా అన్పించడం లేదన్నారు. దీనివల్ల అనేక నష్టాలు కలుగుతున్నాయని, కోచింగ్ కేంద్రాలు లాభాలే తప్ప నాణ్యత పట్టించుకోవడం లేదని, ఫీజుల భారం పేదవాళ్లను కుంగదీస్తోందని తెలిపారు. గుర్తింపు లేని కోర్సులు, అర్హతలేని బోధకులు, పాత సిలబస్ వాడకం వల్ల విద్యా ఫలితాలు దెబ్బతింటున్నాయని గుర్తించారు. . తప్పుడు అంచనాలు, ఆర్థిక నష్టాలు, విద్యా అంతరాయాలు పెంచుతున్నాయని తెలిపారు.

## బీజేపీ కుట్రలను సాగనీయం

-మొదటిపేజీ తరువాయి

యూనివర్సిటీలో రోహిత్ వేముల కులవివక్ష కారణంగా బలవన్మరణానికి పాల్పడితే రాహుల్‌గాంధీ యూనివర్సిటీకి చేరుకొని, బాధితులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజాప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా దూసుకుపోతోందన్నారు. కేవలం 50 రోజుల్లో కులగణన పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, సచిన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో 33 ప్రశ్నలు

-మొదటిపేజీ తరువాయి

హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్‌లో భాగంగా జనగణన సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి నిర్దేశించిన ఫార్మాట్‌కు అనుగుణంగా వివరాలను సేకరిస్తారు. తమ పరిధిలోని ప్రతి ఇంటి వద్ద మొత్తం 33 రకాల ప్రశ్నలు అడిగి సమాచారం సేకరించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆయా వివరాలను పౌరులు తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది. కేంద్రంతో పాటు రాష్ట్రాలు అమలు చేసే కార్యక్రమాలన్నింటికీ జనగణన గణాంకాలే అత్యంత ప్రామాణికం.

ఈ వివరాలు ఇవ్వాలి..

ఈ వివరాల ఆధారంగానే ప్రభుత్వం వివిధ కార్యక్రమాల అమలుకు వ్యూహాలను రచిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు రిజర్వేషన్ల అమలు, డీలిమిటేషన్ తదితరాలఈ వివరాల ఆధారంగానే ప్రభుత్వం వివిధ కార్యక్రమాల అమలుకు వ్యూహాలను రచిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు రిజర్వేషన్ల అమలు, డీలిమిటేషన్ తదితరాలన్నింటికీ జనగణనే కీలకం. దేశంలో చివరగా 2011లో జనగణన జరిగింది. తర్వాత 2021లోనే జరగాల్సి ఉండగా.. కోవిడ్--19 ప్రభావంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది. తాజాగా ప్రారంభమైన సెన్సెస్--2027 ప్రక్రియలో ఎన్యూమరేటర్ తన మొబైల్ ఫోన్‌లో వివరాలు సేకరిస్తారు. ప్రత్యేక యాప్/పోర్టల్ ద్వారా ప్రశ్నలకు సమాధానాలు స్వీకరిస్తారు. న్నింటికీ జనగణనే కీలకం. దేశంలో చివరగా 2011లో జనగణన జరిగింది. తర్వాత 2021లోనే జరగాల్సి ఉండగా.. కోవిడ్--19 ప్రభావంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది. తాజాగా ప్రారంభమైన సెన్సెస్--2027 ప్రక్రియలో ఎన్యూమరేటర్ తన మొబైల్ ఫోన్‌లో వివరాలు సేకరిస్తారు. ప్రత్యేక యాప్/పోర్టల్ ద్వారా ప్రశ్నలకు సమాధానాలు స్వీకరిస్తారు.

## మార్చిలోగా ప్రభుత్వం చేతికి మెట్రో

-మొదటిపేజీ తరువాయి

సంస్థ ఒప్పంద కాలపరిమితి 2026 నవంబరు 27తో ముగియనుంది. స్వాధీనం పూర్తయిన తరువాత కూడా మరో ఏడాది పాటు అదే సంస్థ నిర్వహణ కొనసాగించనుంది.

**కార్యదర్శుల కమిటీ నివేదిక**

మెట్రోరైలు స్వాధీనం కోసం ప్రభుత్వం సీఎస్ ఆధ్వర్యంలో కార్యదర్శుల కమిటీని నియమించింది. ఈ కమిటీ మెట్రోరైలు రెండోదశ ముందుకు వెళ్లాలంటే.. తొలిదశ పూర్తిగా ప్రభుత్వ అధీనంలోనే ఉండాలని, తద్వారా సంస్థ మనుగడ సాధ్యమని తెలిపింది. మెట్రోరైలు విధానం-2017, ఫేజ్-2 అనుమతులకు పట్టణ వ్యవహారాలశాఖ నిబంధనలు, మెట్రోరైలు వ్యవస్థల్లో అంతర్జాతీయ అనుభవాలు, వేర్వేరు యాజమాన్యాల కింద ప్రాజెక్టుల నిర్వహణ, ప్రయాణికుల అనుభవాలు, దీర్ఘకాల ఆర్థిక సుస్థిరత అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఎల్అండ్‌టీ మెట్రోరైలులో మొత్తం వాటా తీసుకుని, స్వాధీనం చేసుకోవాలని కార్యదర్శుల కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. స్వాధీనంలో జరిగే ఆలస్యంతో మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు వ్యయం ఏటా 5శాతం పెరిగే అవకాశముందని తెలిపింది. మరోవైపు ఎల్అండ్‌టీ సంస్థ డెఫినెటివ్ ఒప్పందంపై సంతకం చేయనందున యాజమాన్య విభజన సాధ్యం కాదని అభిప్రాయపడింది. ఆస్తులు, వ్యాపారానికి బదులుగా సంస్థలో ఈక్విటీని కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇదే సమయంలో అప్పులు, బీటీఏ నిబంధన, ఫలక్‌నుమా కారిడార్ అడ్డంకులు, కేంద్రంనుంచి వీజీఎఫ్ బకాయిలున్నట్లు గుర్తించింది. ఆ మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేసింది.

**స్వాధీనం ఎందుకంటే..**

పెరుగుతున్న నగర జనాభా, విస్తరణకు అనుగుణంగా మెట్రోరైలు సర్వీసులు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫేజ్-2ఏ కింద రూ.24,269 కోట్ల వ్యయంతో 76.4కి.మీ., ఫేజ్-2బీ కింద రూ.19,579కోట్ల వ్యయంతో 86.1కి.మీ.ల మార్గానికి కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించింది. కేంద్ర, రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో వ్యయం భరించాలని సూచించింది. ఈ ప్రతిపాదనలపై కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక అధికారి పలు అభ్యంతరాలు లేవనెత్తారు. ఫేజ్-1 ఎల్అండ్‌టీ ఆధ్వర్యంలో నడుస్తుండగా.. ఫేజ్-2ఏ, 2బీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసులు ఏ విధంగా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రెవెన్యూ విభజన ఎలా చేస్తారని అడిగారు. ఇదికాకుండా 2025 జులై సమావేశంలో ఫేజ్-1 నిర్వహణతో పాటు ఫేజ్-2 నిర్మాణ నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎల్అండ్‌టీతో కలిపి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేద్దామని ఎల్అండ్‌టీ మెట్రో ఎండీ ప్రతిపాదించారు. కానీ ఈ ఒప్పందంలో ఫేజ్-1ను మినహాయించడానికి ఇష్టపడలేదు. అధిక వడ్డీలతో ఉన్న అప్పు రూ.12వేల కోట్లను తక్కువ వడ్డీతో రీఫైనాన్స్ చేయించాలని కోరారు. తర్వాత తాము రవాణా వ్యాపారం నుంచి బయటకు వచ్చామని, ఎల్అండ్‌టీ ఇన్‌ఫ్రాలోని వాటాను ఎడిల్వైస్ సంస్థకు 2024 ఏప్రిల్‌లోనే అప్పగించినట్లు వివరిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు లేఖ రాశారు. వేర్వేరు సంస్థల యాజమాన్యాలతో ఇబ్బందులు ఉంటాయని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలోసీఎంతో జరిగిన సమావేశంలో మెట్రోరైలును ఎల్అండ్‌టీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయం జరిగింది.

## ఆశా కార్యకర్తల 'చలో హైదరాబాద్' ఉద్రిక్తం

సుల్తాన్‌బజార్

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) తమ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం చేపట్టిన 'చలో హైదరాబాద్' ఉద్రిక్తంగా మారింది. కోఠిలోని వైద్య, కుటుంబ సంక్షేమ కమిషనర్(సీఎఫ్‌డబ్ల్యూ) కార్యాలయ ముట్టడికి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు కదం తొక్కగా..ముందస్తు సమాచారంతో ఉదయం నుంచే అక్కడ పోలీసులు భారీగా మోహరించారు. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్(డీఎంహెచ్ఎస్) క్యాంపస్ ప్రధాన ప్రవేశద్వారం మూసేసి లోపలికి ఎవ్వరినీ అనుమతించలేదు. అదనపు డీసీపీ ఆనంద్, సుల్తాన్‌బజార్ ఏసీపీ మైనం మట్టయ్య, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ నరేశ్ పర్యవేక్షణలోని అదనపు బలగాలు ఆశా కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించాయి. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యకర్తలు కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా నుంచి ప్రదర్శనగా రాగా.. డీఎంహెచ్ఎస్ చౌరస్తా వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా పోలీసులు జయలక్ష్మితోపాటు మిగతా కార్యకర్తలను ఈడ్చుకుంటూ వాహనాల్లోకి ఎక్కించడంతో పరిస్థితి రణరంగంగా మారి..ఇరువర్గాలకు స్వల్ప గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్‌కు చెందిన సావిత్రి సొమ్మసిల్లి పడిపోవడంతో పోలీసులు 108 వాహనంలో ఆమెను ఆసుపత్రికి తరలించారు. సుమారు 700 మంది కార్యకర్తలను నగరంలోని 16 పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

**సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉద్ధృతం**

గత 20 సంవత్సరాలుగా వైద్య సేవలందిస్తున్న 28 వేల మంది ఆశా కార్యకర్తలకు స్థిర వేతనం రూ.18 వేలు చెల్లించాలని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. కమిషనర్‌కు గోడు వెళ్లబోసుకుందామని వస్తే పోలీసులు అడ్డుకోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి



మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.

"మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

### టీఎంసీపై విమర్శలు

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు.

"బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ. 2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సీటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."

### అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు.

అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు.

"మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# దేశంలో తొలి 'కౌంటర్ టెర్రరిజం పాలసీ' 'ప్రహార్'తో ఇక ఉగ్రవాదులకు చుక్కలే!




ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర హోం శాఖ సిద్ధమైంది. 'ప్రహార్' పేరుతో దేశంలో తొలి ఉగ్రవాద నిరోధక విధానాన్ని (కౌంటర్ టెర్రరిజం పాలసీ) తీసుకొచ్చింది. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే రీతిలో ఈ పాలసీని రూపొందించారు. సీమాంతర ఉగ్రవాదం, సైబర్ దాడులు, డ్రోన్ల దుర్వినియోగం, సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ పాలసీని తీసుకొచ్చారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సోమవారం తన వెబ్‌సైట్‌లో ప్రహార్ డాక్యుమెంట్‌ను అప్లోడ్ చేసింది.

"సీమాంతర ఉగ్రవాదంతో పాటు నేరస్థులైన హ్యాకర్లు, ఇతర దేశాలు సైబర్ దాడుల ద్వారా భారత్‌ను టార్గెట్ చేస్తున్నాయి. భారతదేశం నీరు, భూమి, గాలి ద్వారా ఉగ్రవాద ముప్పులను ఎదుర్కొంటోంది. విద్యుత్, రైల్వేలు, విమానయానం, ఓడరేవులు, రక్షణ, అంతరిక్షం, అణుశక్తితో సహా దేశ ఆర్థిక వ్యవస్థలోని కీలకమైన రంగాలను విదేశీ శక్తులు, ముష్కరుల నుంచి రక్షించే సామర్థ్యాలను అభివృద్ధి చేశాం." అని హోం శాఖ 'ప్రహార్' డాక్యుమెంట్‌లో పేర్కొంది.

### హోంశాఖ డాక్యుమెంట్‌లో కీలక విషయాలు

"ఉగ్రవాదాన్ని ఓ మతానికి, ప్రాంతానికి, నాగరికతకు భారత్ ఆపాదించబోదు. భారతదేశం అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఖండిస్తుంది. నిరంతరం ఉగ్రవాద బాధితులకు అండగా నిలుస్తుంది. ప్రపంచంలో హింసకు ఎటువంటి చోటు లేదని నమ్ముతుంది. ఈ క్రమంలో జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుంది. సరిహద్దు అవతల నుంచి చేసే స్పాన్సర్డ్ టెర్రరిజం భారత్‌పై చాలా కాలంగా ప్రభావం చూపుతోంది. జిహాదీ టెర్రర్ గ్రూపులు, వారికి సంబంధించిన సంస్థలు దేశంలో దాడులకు ప్రణాళికలు వేసి అమలు చేస్తూనే ఉన్నాయి." అని హోం శాఖ డాక్యుమెంట్‌లో వెల్లడించింది.

### 'విదేశాల నుంచి ముష్కరులు కుట్రలు'

ఆల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్) వంటి టెర్రర్ గ్రూప్స్ గురించి కూడా ఈ పాలసీలో కేంద్ర హోం శాఖ ప్రస్తావించింది. ఈ టెర్రర్ గ్రూపులు స్లీపర్ సెల్స్ ద్వారా భారత్‌లో హింసను ప్రేరేపించడానికి ప్రయత్నించాయని పేర్కొంది. విదేశాల నుంచి పనిచేస్తున్న ముష్కరులు దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి కుట్రలు పన్నారని స్పష్టం చేసింది. పంజాబ్, జమ్ముకశ్మీర్ లాంటి రాష్ట్రాల్లో ఉగ్ర సంస్థలు డ్రోన్లు వాడి తమ నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేస్తున్నాయని వెల్లడించింది.

"డిజిటల్ టెక్నాలజీని టెర్రరిస్టులు వాడుతున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఇన్‌స్టంట్ మెసేజింగ్ అప్లికేషన్‌లు, ఎన్‌క్రిప్షన్ టూల్స్, డార్క్ వెబ్, క్రిప్టో వాలెట్‌లను ఉగ్రవాద ప్రచారం, నిధులు, కార్యాచరణ మార్గదర్శకత్వం కోసం ఉపయోగిస్తున్నారు. ముష్కరులు వాడే జదీ=చీజుణ (కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్, ఎక్స్‌ప్లోజివ్, డిజిటల్) వంటి వాటిని యాక్సెస్ చేయడం ఉగ్రవాద నిరోధక (కౌంటర్ టెర్రరిజం) ఏజెన్సీలకు ఒక సవాల్‌గా మిగిలిపోయింది. దేశం గాలి, భూమి, నీటి ద్వారా ప్రమాదాలను ఎదుర్కొంటోంది. "అని హోం శాఖ 'ప్రహార్' డాక్యుమెంట్‌లో పొందుపర్చింది.

ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విధానంలో భాగంగా కేంద్ర హోంశాఖ ఓ రోడ్‌మ్యాప్‌ను సైతం రూపొందించింది. నేరస్థులపై కేసులను బలంగా నమోదు చేసేందుకు ఎఫ్ఐఆర్ నమోదు నుంచి దర్యాప్తు జరిగే వరకు ప్రతి దశలోనూ లీగల్ నిపుణుల సలహా తీసుకోవాలని పేర్కొంది. దేశ యువతను ఉగ్ర గ్రూపులు రిక్రూట్ చేసుకుంటున్నాయని, అలాంటి వ్యక్తులపై న్యాయపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. తీవ్ర హింసకు పాల్పడినా, యువతను ప్రలోభ పెట్టినా ఆ తర్వాత జరిగే పరిణామాల గురించి ఎన్జీఓలు, మతపరమైన నాయకులకు వివరించనున్నట్లు తెలిపింది. భద్రతా సమస్యలను ఓ సహకార పద్ధతిలో, సాంకేతికంగా, కమ్యూనిటీ స్థాయిలో పరిష్కరించే రీతిలో సూచనలు చేస్తూ ప్రహార్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చారు.

### ప్రహార్ లక్ష్యాలు ఏంటంటే?

దేశ పౌరులను రక్షించడానికి ఉగ్రవాద దాడులను నివారించడం


కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని తేవడం

చట్టపరమైన విధానాలను పాటిస్తూ మానవ హక్కులను కాపాడడం

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పరిస్థితులను అరికట్టడం (తగ్గించడం)

అంతర్జాతీయంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రపంచ భాగస్వాములతో కలిసి పనిచేయడం

# లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'- స్టాలిన్‌పై విజయ్ ఫైర్



తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్?పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

### చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు. "తమిళనాడు అంటే విజయ్- విజయ్ అంటే తమిళనాడు" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమ య్యా యని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్?కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.

### రాజకీయాల్లో ఆసక్తి


ఇదిలా ఉండగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐఏడీఎంకే) ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మధ్య పోటీ నెలకొంది. ఎన్డీఏలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక డీఎంకే కూటమిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ రాజకీయ సమీకరణాల మధ్య విజయ్ పార్టీ టీవీకే కొత్త శక్తిగా రంగప్రవేశం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినీ కెరీర్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టిన విజయ్, యువత మరియు అభిమానుల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఆయన సభలకు భారీగా జనసందోహం తరలివస్తుండటం రాజకీయ వర్గాల్లో ఇపప్పు చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీపై నేరుగా దాడి చేస్తూ, ప్రజలతో భావోద్వేగ అనుబంధం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, విజయ్ వ్యాఖ్యలతో తమిళనాడు రాజకీయాల్లో వేడి మరింత పెరిగింది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రత్యామ్నాయ నాయకత్వంగా తనను ప్రజలకు పరిచయం చేసుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ వ్యాఖ్యలు ఎంత మేర ప్రభావం చూపుతాయో, టీవీకే ఎంత వరకు ప్రభావం చూపగలదో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

## 'తేజస్' తగ్గిపోయిందా!

న్యూఢిల్లీ

దేశీయంగా అభివృద్ధి చేసిన తేలికరకం తేజస్ యుద్ధ విమానాల వినియోగాన్ని వాయుసేన తాత్కాలికంగా పక్కన పెట్టిందంటూ వార్తలు వస్తున్నాయి! ప్రభుత్వ రంగ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆ యుద్ధ విమానాలు తరచూ ప్రమాదాల బారిన పడుతుండటంతో ముందుజాగ్రత్తగా ఈ నిర్ణయానికి వచ్చినట్టు చెబుతున్నారు. ఫిబ్రవరి 7వ తేదీన తేజస్ విమానం ల్యాండవుతుండగా ప్రమాదానికి గురైనట్టు సోమవారం వార్తలొచ్చాయి. పైలట్ సురక్షితంగా బయటపడ్డా, ఆ ప్రమాదంలో విమానం బాగా దెబ్బతిన్నట్టు అవి పేర్కొన్నాయి. కానీ దీన్ని హెచ్ఏఎల్ మంగళవారం ఖండించింది. జరిగింది ప్రమాదం కాదని, 'చిన్న ఘటన'మాత్రమేనని చెప్పుకొచ్చింది. ఈ మేరకు సంస్థ అధికార ప్రతినిధి ఒక ప్రకటన జారీ చేశారు. "తేజస్ నేలకూలిందన్న వార్తలు నిజం కాదు. విమానం నేలపై ఉండగా చిన్న సాంకేతిక సమస్య తలెత్తిందంతే"అని పేర్కొన్నారు. "తేజస్ విషయంలో ప్రపంచంలోని అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నాం. తాజా ఉదంతాన్ని లోతుగా పరిశీలిస్తున్నాం. ఈ విషయంలో వాయుసేనతో కలిసి పని చేస్తున్నాం. సమస్య త్వరలో పరిష్కారం అవుతుంది"అని వివరించారు. అయితే తేజస్‌లో తాజాగా తలెత్తిన సాంకేతిక సమస్యకు సంబంధించి వివరాలేమీ వెల్లడించలేదు. ఫిబ్రవరి 7న ఒక వైమానిక స్థావరంలో ల్యాండయ్యే క్రమంలో తేజస్ విమానం రన్‌వేను దాటి ముందుకు వెళ్లిపోవడంతో బాగా దెబ్బ తిన్నట్టు చెబుతున్నారు. దాంతో అదిక వినియోగానికి ఏమాత్రమూ పనికిరాదని వాయుసేన నిర్ధారించినట్టు వార్తలొచ్చాయి. దీనిపై కూడా హెచ్ఏఎల్ తన ప్రకటనలో స్పందించలేదు. ప్రస్తుతానికి తేజస్ రకం విమానాలన్నింట్లో వాయుసేన పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెబుతున్నారు. భద్రత తదితర ప్రమాణాలను పూర్తిగా నిర్ధారించుకున్నాకే తిరిగి వాటి వాడకంపై నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. షెడ్యూల్ మేరకు తేజస్ శ్రేణిలో రెండో తరం ఎంకే1ఏ యుద్ధవిమానాల భద్రతా ప్రమాణాలను వచ్చే ఏప్రిల్లో వాయుసేన పూర్తిస్థాయిలో తనిఖీ చేయాల్సి ఉంది. వాటిని వాయుసేన అమ్ములపొదిలోకి చేర్చుకోవడంపై ఆ తర్వాతే రక్షణ శాఖ తుది నిర్ణయానికి రానుంది. వాయుసేనలో ప్రస్తుతం 30 తేజస్ ఎంకే1 శ్రేణి యుద్ధ విమానాలు సేవలందిస్తున్నాయి. తేజస్ తాజా ప్రమాదానికి సాంకేతిక సమస్యలే కారణమని ప్రాథమికంగా తేలినట్టు చెబుతున్నారు. ముఖ్యంగా విమానంలోని పలు ఆన్‌బోర్డ్ వ్యవస్థల్లో కీలక వైఫల్యాలను గుర్తించారని అంటున్నారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రహార్




దిల్లీ

కేంద్ర ప్రభుత్వం సోమవారం "ప్రహార్" పేరుతో దేశంలో తొలి ఉగ్రవాద నిర్మూలన విధానానికి తెరతీసింది. బహుముఖ వ్యూహాన్ని అవలంబిస్తూ ఉగ్రవాదం పట్ల ఏమాత్రం సహనం వహించరాదన్నది ఈ విధానంలోని ప్రధాన అంశం. నిఘా ఆధారంగా ఉగ్రవాద హింసను నిరోధించడం, ఉగ్రవాదులకు, వారికి ఆర్థిక సాయం చేసేవారికి, మద్దతు దారులకు నిధులు, ఆయుధాలు, ఆశ్రయం అందకుండా చేయడం ఈ పథకం ఉద్దేశమని హోంశాఖ పేర్కొంది. దేశ విదేశాల నుంచి ఎదురవుతున్న ఉగ్రవాద ముప్పును నిర్మూలించేందుకు ఈ విధానానికి ఏడు స్తంభాల్లాంటి అంశాలను నిర్దేశించారు. ఉగ్రవాద నిరోధం, సత్వర స్పందన, అంతర్గత సామర్థ్యాల వినియోగం, మానవహక్కులు, చట్టపాలన ఆధారిత పద్ధతుల అనుసరణ, ఉగ్రవాదానికి దారితీస్తున్న మత ఛాందస భావనల కట్టడి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలతో జతకలవడం అనే ఈ అంశాలు ప్రహార్‌కు పునాది వంటివని స్పష్టం చేసింది. భారత్ పొరుగున తరచూ అస్థిర పరిస్థితులు నెలకొంటున్న కారణంగా ఆయా ప్రాంతాల్లో అరాచక పరిస్థితులు తలెత్తుతున్నాయి. మన ప్రాంతంలోని కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంగా ఎంచుకున్నాయని హోంశాఖ తన విధాన పత్రంలో పాకిస్థాన్‌ను పరోక్షంగా ప్రస్తావించింది.

"భారత్ ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతీయతకూ, నాగరికతకూ ముడిపెట్టదు. ఉగ్రవాదం ప్రకటిత, అప్రకటిత లక్ష్యాలు ఏవైనా భారత్ ఎల్లవేళలా దాన్ని నిర్ద్వంద్వంగా ఖండిస్తూనే ఉంది" అని హోంశాఖ విధాన పత్రం పేర్కొంది. కొన్ని వర్గాల్లో నెలకొన్న దారిద్ర్యం, నిరుద్యోగం వంటి సమస్యల్ని ప్రతికూల శక్తులు తమకు అనుకూలంగా ఉపయోగించుకోకుండా నిరోధించేందుకు భారత ప్రభుత్వం ఆయా సమస్యల పరిష్కారానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని పేర్కొంది. ఉగ్రవాద కార్యకలాపాల కోసం సమాచార, కమ్యూనికేషన్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని దురుపయోగ పరిచే తత్వాన్ని నిర్మూలించేందుకు తాము కంకణబద్ధులమై ఉన్నామని విధానపత్రం తెలిపింది. ఇందుకోసం సాంకేతిక పరిజ్ఞాన రంగంలో పెట్టుబడులు పెంచడంతోపాటు, ప్రైవేటు భాగస్వామ్యానికి వీలు కల్పిస్తున్నట్టు వెల్లడించింది.

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు




తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ఈరోజు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదైంది. గతంలో ఉన్న 6.41 కోట్ల ఓటర్లతో పోలిస్తే, ఈ ప్రక్షాళనలో ఏకంగా 74 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం గమనార్హం. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, నివాసం మారుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా వెరిఫై చేసిన తర్వాతే ఈ భారీ తొలగింపులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. లింగ నిష్పత్తి పరంగా చూస్తే ఈసారి కూడా తమిళనాడులో మహిళా ఓటర్లే ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తం 5,67,07,380 మంది ఓటర్లలో 2.89 కోట్ల మంది మహిళలు ఉండగా, 2.77 కోట్ల మంది పురుషులు, 7,617 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు వచ్చిన లక్షలాది అప్లికేషన్లను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్లను కూడా జాబితాలో చేర్చారు. ఈ వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది.

## సంపాదకీయం

# ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు నాలుగేళ్లు

ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడులు పూర్తి యుద్ధంగా మారి నాలుగేళ్లు దాటుతున్న వేళ, ఈ యుద్ధ మారణహోమానికి ముగింపే కనిపించడం లేదు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో అతి పెద్ద సైనిక సంఘర్షణగా నిలుస్తున్నది. తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టాలతో పాటు మిలియన్ల మంది స్థానభ్రంశం, మౌళిక సదుపాయాల విధ్వంసాలు నమోదు కావడం విచారకరం. ఉక్రెయిన్ అద్భుత ధైర్యసాహసాలతో, పాశ్చాత్య దేశాల మద్దతుతో రష్యా దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతూ "స్టీల్ పోర్కుపైన్" రక్షణను కొనసాగిస్తున్నది. వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం, మిలియన్ల కొద్ది ప్రజలు శరణార్థులుగా మారడంతో ఒక తరం తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేసింది. రష్యా బలగాలు ఉక్రెయిన్‌లోకి కీలక మౌళిక వనరులు, పవర్ గ్రిడ్‌లను లక్ష్యంగా చేసుకొని "ఇంధన ఉగ్రవాదం (ఎనర్జీ టెర్రరిజమ్)" మార్గాలను అనుసరిస్తున్నది. ఉక్రెయిన్ ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడానికి రష్యా, తన సార్వభౌమాధికారాన్ని కాపడుకోవ డానికి యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా, ఆహార భద్రత, దౌత్య సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. ఉక్రెయిన్ తన ప్రాదేశిక సమగ్రతను కాపాడకపోవడానికి, అంతర్జాత చట్టాల ప్రకారం శాంతిని కోరుకుంటూ, రష్యా దాడులకు బదులు ఇస్తున్నది. గత 27 మాసాలుగా ఇజ్రాయిల్–పాలస్తీనా యుద్ధం కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదిరినట్లే కుదిరి తిరిగి ఆయుధాల మంటలు ఎగిసిపడడం కొనసాగుతోంది.

ఉక్రెయిన్‌పై రష్యా దాడిలో అపార ఆస్తి, ప్రాణ నష్టాలు: ఉక్రెయిన్ – రష్యా యుద్ధంలో ఇరు పక్షాలకు చెందిన లక్షల మంది సైనికులు, సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోగా, మిలియన్ల కొద్దీ గాయపడడం, పది మిలియన్లకు పైగా ఉక్రెనియన్లు నిర్వాసితులుగా మారి శరణార్థి శిబిరాల్లో అమానవీయ దుస్థితుల్లో ప్రాణాలను బిగబట్టి ఊపిరి పీల్చుకుంటున్నారు. వివిధ అంచనాల ప్రకారం ఇప్పటి వరకు లక్ష వరకు ఉక్రెనియన్ బలగాలు చనిపోగా, 4 లక్షలకు పైగా గాయపడ్డారు. అదే విధంగా కనీసం 12.25 లక్షల రష్యా బలగాలు ప్రాణాలను కోల్పోవడం లేదా గాయపడడం జరిగినట్లు తెలుస్తున్నది. రష్యా ఆక్రమించిన భూభాగాన్ని వెనక్కి తీసుకోవడానికి ఉక్రెయిన్, ఉక్రెయిన్‌ను ఆక్రమించాలని రష్యా తమ తమ పోరాటాలను ఉధృతంగా చేస్తున్నాయి. నేడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధ విరమణకు చేసిన ప్రయత్నాలు పని చేయలేదు. నేటికి ఉక్రెయిన్ దాదాపు 6 లక్షల వరకు మరణించి లేదా గాయపడి ఉంటారని తెలుస్తున్నది. ఉక్రెయిన్ : రష్యా పక్షాల మరణాలు/గాయపడిన వారి నిష్పత్తి 1 : 2.5 ఉండవచ్చని తెలుస్తున్నది. నాలుగేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు కనబడడం లేదు. రష్యా ఏకపక్షంగా విలీనం చేసుకున్న నాలుగు ఉక్రెయిన్ భూభాగాలను తిరిగి ఉక్రెయిన్‌కు ఇవ్వడం జరగదని రష్యా పట్టుపడుతోంది. ఇప్పటికే ఉక్రెయిన్‌కు చెందిన 18 శాతం భూభాగం రష్యన్ నియంత్రణలోకి వెళ్లింది. ఏకపక్షంగా ఉక్రెయిన్ బలహీన దేశమంటూ రష్యా చేసిన దండయాత్రతో పుతిన్ భారీ మూల్యం చెల్లిస్తున్నారు. ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరకూడదని, రష్యా రసరిహద్దుల వరకు నాటో కూటమి విస్తరణ జరగడం తమ భద్రతకు ప్రతికూలమని పుతిన్ వాదిస్తున్నారు. ఉక్తెయిన్ ఒక స్వతంత్ర దేశమే కాదని రష్యా విచిత్రంగా వాదిస్తోంది.

ఉక్రెయిన్ గత చరిత్ర – యుద్ధం ప్రారంభం: 1700ల్లో రష్యా సామ్రాజ్య పాలనలో ఉన్న ఉక్రెయిన్ 1917లో రష్యా ఉద్యమంతో రష్యా సామ్రాజ్య పాలన నుంచి విముక్తమై 1922లో సోవియట్ యూనియన్‌లో భాగమై పోయింది. 1930ల్లో మిలియన్ల ఉక్తెనియన్లు కరువుకాటకాలతో ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో మరో సారి ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా నిలబడింది. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించడం, ఉక్తెయిన్ వేర్పాటువాదులకు రష్యా మద్దతు ఇవ్వడం కూడా ఉక్రెయిన్ కోపానికి కారణం అయ్యింది. నాటో తన దేశాన్ని ఆక్రమించారని చూస్తున్నదని రష్యా, రష్యా నుంచి తమ దేశ ప్రాంతాలకు ప్రమాదం ఏర్పడుతున్నదని ఉక్రెయిన్ భావించడంతో యుద్ధ విరమణ దిశగా అడుగులు పడడం లేదు. ఈ వ్యాసం రాస్తున్న సమయంలో కూడా రెండు దేశాల మధ్య భీకర సాయుధ పోరు కొనసాగుతూనే ఉన్నది. రష్యాలోని మెజారిటీ ప్రజలే కాకుండా పుతిన్ లాంటి నాయకులు కూడా ఉక్రెయిన్ తమ దేశంలో భాగమే అని భావించడంతో రెండు దేశాల మధ్య విభేదాలు రోజు రోజుకు పెరగడం, చివరకు 24 ఫిబ్రవరి 2022న రష్యా పూర్తి స్థాయి దాడి చేయడంతో యుద్ధం అనివార్యం అయ్యింది. 2019లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పాటు అమెరికా, యూరోప్ దేశాల సహకారంతో యుద్ధం మారణహోమంగా మారింది. రష్యా పక్షాన చైనా, ఇరాన్, ఉత్తర కొరియాలు నిలవడంతో నువ్వా నేనా అనే రీతిలో మారణహోమం కొనసాగుతున్నది.

సమీపంలో కానరాని యుద్ధ విరమణ ఆలోచనలు: నేడు ఉక్రెయిన్–రష్యా యుద్ధం కాల్పుల విరమణ లేదా ముగింపుకు రావాలంటే ఇరు పక్షాలను ఒక టేబుల్‌పై చర్చలకు కూర్చోబెట్టాల్సి ఉంది. ఇది చాలా కష్టసాధ్యమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఈ యుద్ధానికి చరమగీతం పాడడానికి నాలుగు మార్గాలు కనిపిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. వీటిలో యుద్ధం దీర్ఘకాలం కొనసాగడం, యుద్ధ తీవ్రత తగ్గడం, యూఎస్ యూరోప్‌ల సహకారంతో ఉక్రెయిన్ గెలవడం, లేదా రష్యా గెలుపు బాటన నిలవడం లాంటి పరిష్కార మార్గాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా యుద్ధ ముగింపును కోరుతున్నప్పటికీ రష్యా ఆధిపత్యాన్ని అంగీకరించడం అసాధ్యమే. యూఎస్, యూరోప్‌ల మిలటరీ, ఆర్థిక సహకారంతో మాత్రమే ఉక్రెయిన్ పై చేయి సాధించగలదు. కాల్పుల విరమణ లేదా యుద్ధ విరమణ చర్చలకు ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ ఈ ప్రతిపాదనలను రష్యా వ్యతిరేకిస్తున్నది. ఎవరు పట్టు వారిది. యుద్ధ భూమిలో పోతున్న ప్రాణాలు ఇరువురివి. ఇరు దేశాలు పౌర సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. దౌత్యపరమైన ప్రతిపాదనలు ఆదిలోనే తుంచబడుతున్నాయి. జెలెన్‌స్కీ, పుతిన్‌లు మంకు పట్టు పట్టుకొని మారణహోమం కొనసాగిస్తున్నారు. మరణాల లెక్కలను సవరించుకుంటున్నారు. ఆకలి కేకలను మించి యుద్ధ మోతలు మోగిస్తున్నారు. రష్యా గెలుపు పశ్చిమ దేశాలకు ఓటమితో సమానం. ఉక్రెయిన్ గెలుపు రష్యా–చైనాలకు తల వంపులు అవుతున్నది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే మారణహోమ మరుభూమి తప్ప అభివృద్ధి ఆనందాలు కనిపించవు. యుద్ధం కొనసాగితే ఇరు దేశాల ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్త 840 కోట్ల ప్రజలు దాని దుష్ప్రభావ వేడికి ప్రభావితం అయ్యారు, అవుతూనే ఉంటారు. రష్యా దండయాత్రకు ఓ పరిష్కారం సత్వరమే దొరకాలని కోరుకుందాం.

# కవితాలోకాన కల్పవల్లి.. దేవులపల్లి

**తెలుగు భావ కవితా రంగంలో ఆయన ఒక ముఖ్య అధ్యాయం.**



ఆయన కవిత్వంలో భావుకత్వం వెల్లివిరుస్తుంది.. ఆయన రాసే గీతాల్లో లాలిత్యం పాఠకులను తన్మయత్వంలో మునిగితేలేలా చేస్తుంది. తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం. ఆంధ్రా షెల్లీగా ప్రఖ్యాతి గాంచి "కృష్ణపక్షం" వంటి గొప్ప రచనను తెలుగు పాఠకులకు అందించిన ఆ మేటి సాహితీ దురంధరుడే "దేవులపల్లి కృష్ణశాస్త్రి". రేడియోలో లలిత గీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రామచంద్రపాలెం గ్రామంలో తమ్మన్నశాస్త్రి, సీతమ్మ దంపతులకు నవంబరు 1, 1897 తేదీన జన్మించారు. అతని విద్యాభ్యాసమంతా పిఠాపురం పాఠశాలలో సాగింది. పాఠశాల రోజుల్లోనే కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం వంటి రచయితల వద్ద ఆంగ్ల సాహిత్యాన్ని ఔపోసన పట్టాడు కృష్ణశాస్త్రి. 1918లో విజయ నగరం వెళ్లి డిగ్రీ చేస్తున్న రోజుల్లోనే ఆయనకు కవిత్వం రాయడం పట్ల మమకారం ఏర్పడింది. డిగ్రీ పూర్తి చేసి పెద్దాపురంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాక ఆయన పూర్తిస్థాయిలో రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు. బ్రహ్మసమాజం లోను, నవ్య సాహితీసమితి లోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. 1922లో కృష్ణశాస్త్రి సతీమణి అర్ధాంతరంగా మరణించడంతో కొన్నాళ్లు అదే బాధలో గడిపారు ఆయన. అదే బాధలో అనేక విషాద కవితలు రాశారు. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి ఖండకావ్యాలు అలా పుట్టినవే. 1929లో రవీంద్ర నాథ్ టాగుర్‌తో ఏర్పడిన పరిచయం కృష్ణశాస్త్రి జీవితాన్ని మరో మలుపు తిప్పింది. మరిన్ని కవితా రచనలను చేసేలా ప్రేరేపించింది. లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం – కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. చందమామ లోని చల్లదనాన్ని, మందార పువ్వులోని మకరందాన్ని, గుండెలోని ఆర్ద్రతని రంగరించి రాస్తే అది కృష్ణశాస్త్రి పాటవుతుంది. పట్టు పరికిణిలో ఒదిగిన సింగారం కృష్ణశాస్త్రి పాట. ఆయన తెలుగు పదం అమ్మమ్మ చేతిలో నేతి నైవేద్యం. వర్షం వచ్చేముందు వీచే చల్లనిగాలి తెమ్మెర తనువును తాకితే ఎంత పులకరిస్తామో, కృష్ణశాస్త్రి కవిత వింటుంటే అదే పులకరింత వీనుల విందుగా వస్తుంది. భావ కవిత్వానికి సినిమా పాటల ద్వారా ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేసిన అతి కొద్ది మంది కవులలో కృష్ణశాస్త్రి ముందుంటారు. తెలుగు సినిమాల్లో జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అని భరతమాతను కీర్తించినా, జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్య ధాత్రి.. అంటూ దేశభక్తిని చాటినా.. ఆకులో ఆకునై , పువ్వులో పువ్వునై , నునులేత రెమ్మనై, సెలయేటిలో పాటనై, తెరచాటు తేటినై , నీలంపు నిగ్గునై... అని మగువ ఆర్ద్రతకు పెద్దపీట వేసినా అది కృష్ణశాస్త్రికే చెల్లింది. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టి, సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించి, మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించాడు. 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు. పిలచిన బిగువటరా, -- మనసున మల్లెల మాలలు, ఆకాశ వీధిలో హాయిగా , ఔనా.. నిజమేనా? సడి సేయకో గాలి


ప్రతి రాత్రి వసంత రాత్రి,

రానిక నీకోసం, ఆకులో ఆకునై,

ఆరనీకుమా ఈ దీపం, గోరింట పూచింది, పగలైతే దొరవేరా, గట్టుకాడ ఎవరో, కుశలమా.. నీకు కుశలమేనా, చుక్కలతో చెప్పాలని, అడుగడుగున గుడి ఉంది, రావమ్మా మహాలక్ష్మి, ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు, ఈనాటి బంధం ఏనాటిదో, వేళ చూస్తే.. సందె వేళ, చీకటి వెలుగుల కౌగిటిలో, పాడనా తెనుగు పాట,

ఇది మల్లెల వేళయనీ, మావి చిగురు తినగానే, లాంటి పాటలు సినీ సాహిత్యంలో అజరామరాలు. 1975లో–ఆంధ్ర విశ్వవిద్యాలయం – కళాప్రపూర్ణ, 1978లో సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ దేవులపల్లి ని వరించాయి. 1964 లో తిరుపతిలో అన్నమయ్య జయంతి ఉత్సవంలో కృష్ణశాస్త్రి పాల్గొన్నారు. ఆయన వెంట బాలాంత్రపు రజనీ కాంతరావు కూడా వెళ్ళారు. ఉపన్యాసం చదివేందుకు ఉద్యుక్తుడైన కృష్ణశాస్త్రి గొంతు బొంగురు పోయింది. దాంతో తన ఉపన్యాసాన్ని రజనీకాంతరావు చేత చదివించారు. వైద్య పరీక్షల్లో అది గొంతు క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. మద్రాసులో కృష్ణశాస్త్రి స్వరపేటికను తొలగించారు. స్వరపేటిక తొలగించిన తరువాత కృష్ణశాస్త్రి దాదాపు పదహారేళ్లు బ్రతికినా, మూగవోయిన కంఠంతోనే అనేక సినిమాలకు పాటలు, ఆకాశవాణికి లలిత గీతాలు రాశారు. 1980 ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు. తెలుగు దేశపు నిలువుటద్దం బద్దలైంది. షెల్లీ మళ్లీ మరణించాడు' అంటూ కృష్ణశాస్త్రి చనిపోయిన రోజున శ్రీశ్రీ రోదించాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ స్పందిస్తూ 'ఒక్క షెల్లీ యే కాదు, కీట్స్, వర్డ్స్‌వర్త్ వంటి మహాశయుల సంయుక్త స్వరూపం కృష్ణశాస్త్రి' అన్నారు.

# ప్రజాసేవలో మేటి జెట్టి



ఆమె బాబాసాహెబ్ అంబేడ్కర్ అడుగు జాడలలో నడిచిన ధీర వనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా భ్యుద యం ఆమె దృక్పథం. లంచగొండి అధికారులకు సింహ స్వప్నం. భార తీయ రిపబ్లికన్ పార్టీ నాయకురా లిగా, అంబేద్కరు వాది గా, దళిత సంక్షేమ కర్తగా,సమాజ సేవకురా లిగా సుపరిచితులు. ఆమే జెట్టి ఈశ్వరీబాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం.

పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవారంగంలో గణనీయ మైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరతరాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించ డానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఈశ్వరీబాయి తన బాల్యం నుంచి స్త్రీ, పురుషుల మధ్య కులాలు, మతాల మధ్య ఈ అంతరాల గురించి ఆలోచించేది, మదన పడేది. ఉద్యమించకుండా, పోరాడ కుండా, ఆత్మగౌరవంతో ప్రజలకు ఏదీ దక్కదని అర్థం చేసుకుని ప్రజలను అందుకు సన్నద్ధం చేసేది. చిన్న, సన్నకారు రైతుల సమస్య లు, రైతు కూలీల కనీస వేతనాలు, ఎస్సీ, ఎస్టీలకు బంజరు భూమితో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, చేనేత, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్‌పీఐ నాయ కత్వంలో ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారు.

ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదు లోని చిలకల గూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామ స్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకున్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణే లోని ఒక సంపన్న కుటుంబానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీ బాయి కూతుర్ని తీసుకొని హైదరా బాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడా లోని మురికివాడలకి వెళ్లి వయోజ నులకు చదువు చెప్తానని ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు. భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించా రు. మెట్రిక్ పాసై పరోపకారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయు రాలిగా వృత్తి జీవితం ప్రారంభిం చారు.. ఆ పాఠశాలలో పనిచేస్తూనే కొందరు సంపన్న కుటుంబాల పిల్లలకు బోధనా తరగతులను నిర్వహించేవారు. స్వంత డబ్బు తోనే గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యా సంస్థలను ప్రారంభించారు. ఈశ్వరీ బాయికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. హైదరాబాదు ప్రజలతో కలిసి పనిచేయడానికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయులయ్యారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్యక్రమా ల్లో పని చేశారు. 1951లో హైదరాబాదు – సికింద్రా బాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా. ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచి నీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పా ట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికులకు ఇళ్లస్థలాలను ఇప్పిం చారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించారు. కౌన్సిలరుగా రెండు పర్యాయాలు పని చేశారు. వెను కటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూ ల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనునాయులతో బౌద్ధ దమ్మ దీక్ష స్వీకారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈశ్వరీబాయి నిజామాబాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడి, షెడ్యూల్డు కులాల వారికి రిజర్వు చేయబడిన ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో టి.ఎస్.సదాలక్ష్మి చేతిలో ఓడిపో యారు. 1967లో జరిగిన ఎన్నికల లో తిరిగి అదే స్థానం నుండి పోటీ చేసి దేవాదాయ శాఖమంత్రిగా పనిచేస్తున్న సదాలక్ష్మిపై విజయం సాధించారు. 1969లో మొదలైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తొలి దశలో ఆమె చేసిన కృషి ప్రశంస నీయం. తెలంగాణ ఉద్యమం కోసం సెపరేట్ తెలంగాణ పోరాట సమితి (ఎస్‌టిపిఎస్) అనే పార్టీని స్థాపిం చారు. 1972లో తిరిగి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి సెపరేట్ తెలంగాణ పోరాట సమితి అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంది ఎల్లయ్యపై గెలిచి రెండవ సారి శాసన సభలో అడుగు పెట్టారు. ఆనాటి రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులలో తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాల కృష్ణయ్య, జి. శివయ్యల వరుసలో ఈశ్వరీబాయి కూర్చునే వారు. పది సంవత్సరాల పాటు శాసనసభలో ప్రతిపక్ష నాయకులలో ముఖ్యమైన పాత్ర వహించారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణను దళిత, బహుజన దృక్పథంతో అర్థం చేసుకొని పాలకు లను ప్రజా క్షేత్రంలో ప్రశ్నించిన ధీర వనిత ఈశ్వరీబాయి.

తెలంగాణ ప్రజా సమితిలో ఆమె కీలక పాత్ర పోషించారు. దానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజాసమితికి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయ కులు పదవులకు ఆశపడి తెలం గాణ ఉద్యమానికి ద్రోహం చేశారు. ఆ సందర్భంలో ఈశ్వరీబాయి 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి'ని స్థాపించి తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని నిలబెట్టిన నిఖార్సైన తెలంగాణ వాది ఈశ్వరీబాయి. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతవరకైనా పోరాడే తత్వం ఆమె సొంతం. తెలంగాణ అంశంపై సభలో జరిగిన చర్చలలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలపై గణాంకా లతో వివరించేవారు. ముల్కీ రూల్స్ ఉల్లంఘనను గర్హించారు.

ఇందిరాగాంధీ విధించిన ఎమ ర్జెన్సీని సైతం వ్యతిరేకించి శాసన సభ నుండి వాకౌట్ చేసి ఈశ్వరీ బాయి సంచలనం సృష్టించారు. పెద్ద మనుషుల ఒప్పందాన్ని ఉపేక్షించడాన్ని దుయ్యబట్టారు. తెలంగాణలో అమలవుతున్న నిర్బంధం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కాల్పులలో మరణించిన అమరుల గూర్చి, ఆంధ్ర ప్రాంతం వారు తెలంగాణ ప్రాంతానికి చేస్తున్న అన్యాయం గురించి శాసన సభలో ఆమె సింహగర్జన చేశారు. సాంఘిక దురాచారాలైన జోగిని వ్యవస్థకు, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా బొజ్జా తారకం, సౌద కాంతయ్యలతో కలిసి ఆమె అలుపెరుగని పోరాటం చేశారు.

ఈశ్వరీబాయి కొంతకాలం మహిళా, శిశు సంక్షేమ బోర్డుకు అధ్యక్షు రాలిగా ఉన్నారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ దళిత ప్రజలు, వెనుకపడిన, బలహీ న, బడుగువర్గాల, మహిళల అభ్యు దయానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు జరిపారు. ఈశ్వరీబాయి జ్ఞాపకార్థం ట్రస్టు, నర్సింగ్ కాలేజి నిర్వహించ బడుతున్నాయి.

ఈశ్వరీబాయి ఏకైక పుత్రిక జె. గీతారెడ్డి. ఆమెను వైద్య విద్యలో పట్టభద్రురాలను చేసి, విదేశాలలో ఉన్నత చదువులు చదివించి డాక్టర్ని చేశారు. తన వలెనే తన కూతురు కూడా సమాజసేవలో పాల్గొనాలని ఆమె అభిలషించారు. గీతారెడ్డి రాష్ట్ర మంత్రిణిగా పనిచేశారు.

ఈశ్వరీబాయి క్యాన్సర్ వ్యాధికి గురై 1991, ఫిబ్రవరి 24 వ తేదీన హైదరాబాదులో మరణించారు.

# జీడిపప్పు ఎక్కువ తింటే ప్రమాదమా?



ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీడిపప్పును మన ఆహారంలో తరచూ తీసుకుంటూ ఉంటాం. అయితే, జీడిపప్పును ఎక్కువగా తీసుకోవడం పలు సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు జీడిపప్పును ఎక్కువగా తీసుకోకపోవడం మంచిందని అంటున్నారు. జీడిపప్పును మితంగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదంటున్నారు. జీడిపప్పు, బాదం, పిస్తా, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు చెబుతుంటారు. డ్రైఫ్రూట్స్ రుచికరంగా ఉండటంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ కారణంగానే వీటి ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ సంపన్నుల నుంచి సామాన్య ప్రజల వరకు వీటిని తమ ఆహారంలో తీసుకుంటున్నారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీడిపప్పును చాలా మంది తమ వంటకాల్లో వినియోగిస్తుంటారు. పాయసం తోపాటు వెజ్, నాన్ వెజ్ పులావ్, బిర్యానీ, స్వీట్లు, బిస్కెట్లు, కేకులు, టాపింగ్ ఐస్‌క్రీమ్స్ లాంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొందరు జీడిపప్పును మాసాల పొడి లేదా కారం లేదా మిరియాల పొడితో నెయ్యిలో వేయించి సేవిస్తారు. ఇలా చాలా రకాలుగా జీడిపప్పును తమ ఆహార పదార్థాల్లో తీసుకుంటూ వాటి ప్రయోజనాన్ని శరీరానికి అందిస్తుంటారు. జీడిపప్పు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతారు. అంతేగాక, శరీర జీవక్రియను పెంచుతాయి. జీడిపప్పులో మోనోఅన్శాజురేటెడ్, పాలీఅన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటితో గుండె ఆరోగ్యానికి ప్రయోజనమే ఉన్నప్పటికీ.. హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు మాత్రం జీడిపప్పును ఎక్కువగా తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పలు ఆరోగ్య సమస్యలు కారణమవుతుందని చెబుతున్నారు. జీడిపప్పు ఆరోగ్యకరమైనది అయినప్పటికీ మితంగా తింటేనే మంచిదని అంటున్నారు. జీడిపప్పును తక్కువ మొత్తంలో తరచూ తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యానికి ఎంతో మేలు అని చెబుతున్నారు. కాగా, ప్రతీ సంవత్సరం నవంబర్ 23న జీడిపప్పు దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ ఆచారం మొదట అమెరికాలో ప్రారంభమైంది. జీడిపప్పు చెట్టు ఈశాన్య బ్రెజిల్‌లో పుట్టిందని చెబుతుంటారు. జీడి పప్పు రైతులను గౌరవించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుతారు. సాధారణంగా జీడిపప్పు చెట్టు జీవితకాలం 60 ఏళ్లు. జీడిపప్పు నాటిన మూడేళ్లలోపు దిగుబడిని ఇవ్వడం ప్రారంభిస్తుంది. గరిష్ట పంటకు ఎనిమిదేళ్లు పట్టవచ్చు.

# అల్లంతో ఆరోగ్య ప్రయోజనాలు



శీతాకాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలకు గురవుతుంటారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తొందరగా జబ్బుల బారినపడుతుంటారు. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల జీర్ణ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలో ముఖ్యంగా అల్లం తీసుకుంటే ఎంతో మంచిది. శీతాకాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తొందరగా జబ్బుల బారినపడుతుంటారు. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల జీర్ణ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలో ముఖ్యంగా అల్లం తీసుకుంటే మంచిది. అల్లంను టీలో మాత్రమే కాకుండా ఇతర ఆహార పదార్థాలకు కూడా జోడించి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. అల్లం శీతాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి మనల్ని కాపాడుతుంది. వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. అంతేగాక, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అందుకే మధుమేహ వ్యాధి బాధితులకు ఇదొక వరమనే చెప్పాలి. అయితే, డయాబెటిస్ ఉన్న వ్యక్తులు అల్లంను మితంగా తీసుకోవాలి. రోజుకు 5 గ్రాములు తీసుకుంటే చాలు. రక్తంలో చక్కరను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది. ఇక అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ లక్షణాలు పుష్కలంగా ఉండటంతో మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శీతాకాలంలో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. వృద్ధులు తగినంత అల్లం తీసుకోవడం వారి ఆరోగ్యానికి మంచిది. శరీర నొప్పులు, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి వృద్ధులకు ఉపశమనం కలిగిస్తుంది. అల్లం కలిపిన మిశ్రమాలు తీసుకోవడం వల్ల శరీరం శక్తివంతం అవుతుంది. వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది.

# వీరికి ద్రాక్ష విషంతో సమానం..



ఉతీజీజూవబ రాతిటవ ఇటటవఞబిబ: ఏదైనా పండు లేదా ఆహారం, రోజూ మితంగా తింటే మంచిది.. అలాంటి దినచర్య అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది.. అయితే.. అవకాశం దొరికినప్పుడల్లా దానిని ఎక్కువగా తింటే, మీరు దానిని అనుభవించాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఈ వ్యాధులు, సమస్యలు ఉన్నవారు ద్రాక్షకు దూరంగా ఉండాలని.. లేకపోతే సమస్యలు తప్పవని సూచిస్తున్నారు. ద్రాక్ష అనేది అందరూ ఇష్టపడే పండు.. తీపి, పులుపు కలగలిపి జ్యూసీగా ఈ చిన్న పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. బ్లాక్, గ్రీన్ ద్రాక్షాలు ఏవైనా.. తినడం ఆరోగ్యానికి చాలా మంచిది.. ఇందులో విటమిన్లు, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.. ఇది గుండె ఆరోగ్యానికి సహాయపడుతుందని.. అందుకే ప్రతి ఒక్కరూ తినాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. సాధారణంగా.. మార్కెట్లో ద్రాక్షను చూసినప్పుడల్లా, ఎంత ఖర్చవుతుందని మనం వెంటనే అడుగుతాము. ద్రాక్షకు అంత ఆహ్లాదకరమైన రుచి ఉంటుంది. ద్రాక్ష ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో.. అంతే ప్రమాదకరమైనది కూడా కావచ్చు. ఈ వ్యాధులు సమస్యలతో బాధపడేవారు ద్రాక్ష తినకూడదని పేర్కొంటున్నారు. ద్రాక్షలో అధిక స్థాయిలో చక్కెర ఉంటుంది.. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. అందువల్ల, వారు ద్రాక్షను పెద్ద పరిమాణంలో తినకూడదు. మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులు, మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకుంటే, ద్రాక్షను నివారించడం మంచిది.ద్రాక్షలో కరగని ఫైబర్ ఉంటుంది. వీటిని ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వస్తాయి. వాటిలోని చక్కెర కంటెంట్ విరేచనాలకు కారణమవుతుంది. వాటిలోని ఫైబర్ కడుపులో కరగదు కాబట్టి, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ద్రాక్షకు దూరంగా ఉండాలి. నల్ల ద్రాక్ష రసం తాగడం వల్ల శరీరంలో పొటాషియం శాతం పెరుగుతుంది. ఇది మూత్రపిండాల సమస్యలు లేదా హైపర్‌కలేమియా ఉన్నవారికి హానికరం. ద్రాక్షలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి.. కాబట్టి ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు ద్రాక్షకు దూరంగా ఉండాలి. మీరు వాటిని తినాలని భావిస్తే, మీరు వైద్యుడి సలహా తీసుకోవచ్చు. వాటిని ఎక్కువగా తినడం కంటే మితంగా తినడం మీ ఆరోగ్యానికి మంచిది.



# పిల్లలు అతిగా ఫోన్ చూస్తున్నారా?

పిల్లల్లో అధిక మొబైల్ వాడకం వ్యసనంగా మారి, వారి శారీరక, మానసిక ఆరోగ్యం, చదువులు, దినచర్యలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 'టెక్స్ట్ నెక్', కళ్ల అలసట, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుత కాలంలో చాలా మంది ఫోన్ చేతికి ఆరో వేలిగా మారిపోయింది. పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా ఫోన్‌ను విపరీతంగా వాడుతున్నారు. ఈ అతి వాడకం పెద్దల కంటే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శారీరకంగా మానసికంగా వారిని ఇబ్బందికి గురి చేస్తుంది. మీ పిల్లలు కూడా అతిగా ఫోన్ చూస్తుంటే వారిని వెంటనే ఆ అలవాటు నుంచి దూరం చేయడం ఎలాగో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. పిల్లలో ఫోన్ చూసే అలవాటు క్రమంగా ఒక వ్యసనంగా మారుతుంది. పిల్లల దినచర్య, చదువు, ఆటలు, సామాజిక కార్యకలాపాలపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. మొబైల్ ఫోన్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల పిల్లల శ్రద్ధ, నిద్ర, మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ అలవాటును ఎలా నియంత్రించాలో, పిల్లలను సమతుల్య, ఆరోగ్యకరమైన దినచర్య వైపు ఎలా ప్రేరేపించాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్ స్క్రీన్‌పై నిరంతరం వేలాడుతూ ఉండటం వల్ల 'టెక్స్ట్ నెక్' వంటి సమస్యలు వస్తాయి, ఇది మెడ, భుజాలు, వెన్నెముకపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. మొబైల్ ఫోన్‌ల నుండి వెలువడే నీలి కాంతి కళ్ళను అలసటకు గురి చేస్తుంది, వాటిని పొడిగా చేస్తుంది, దృష్టిని బలహీనపరుస్తుంది. రాత్రి ఆలస్యంగా మొబైల్ ఫోన్‌లను వాడటం వల్ల నిద్రలేమి, అలసట మరియు చిరాకు పెరిగే నిద్ర హార్మోన్ 'మెలటోనిన్' ఉత్పత్తి తగ్గుతుంది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తగ్గుతుంది, ఇది ఊబకాయం మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మొబైల్ వ్యసనాన్ని అధిగమించాలంటే తల్లిదండ్రులు ముందుగా తమ పిల్లలతో మాట్లాడటం ఉత్తమ మార్గం అని నిపుణులు అంటున్నారు. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల వారి ఆరోగ్యం, చదువులు, మానసిక అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందని పిల్లలకు వివరించడం అవసరం. సమయ పరిమితులను నిర్ణయించడం, మొబైల్ ఫోన్‌ల కోసం ప్రత్యేక సమయాన్ని నిర్ణయించడం, పిల్లలను ఇతర ఆసక్తికరమైన కార్యకలాపాల వైపు ఆకర్షించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆటలు, విహారయాత్రలు, చదువులు, కుటుంబంతో కలిసి చేసే అభిరుచులు మొబైల్ ఫోన్‌ల నుండి దృష్టి మరల్చడానికి సహాయపడతాయి. పిల్లలు మంచి ఉదాహరణను చూడగలిగేలా తల్లిదండ్రులు కూడా మొబైల్ ఫోన్‌ల వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమంగా పిల్లలను కొద్దిసేపు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

# రాబోవు రోజుల్లో మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలోను రాణించగలం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన పోలీస్ క్రీడాకారులకు అభినందన సభ.**

**విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పతకాలను సాధించడం అభినందనీయం.**




**వరంగల్ :** మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలో కూడా పతకాలను సాధించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు అభినందన సభను సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈ అభినందన కార్యక్రమములో పోలీస్ కమిషనర్ ముందుగా పతాకాలను సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా హకీ క్రీడాకారులు సంయుక్తంగా కలసి వరంగల్ పోలీస్ కమిషనర్కు హకీ జెర్సీని బహుకరించడంతో పాటు, ఈ రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో టెబుల్ టెన్నిస్ క్రీడలో కాంస్య పతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనర్కు ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా సీపీ పతకాన్ని అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ క్రీడాకారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా పతకాలను గెలిచిన క్రీడాకారులతో పాటు, ఈ క్రీడల్లో పాల్గోన్న క్రీడాకారులకు సైతం అభినందనలు తెలియజేస్తూ, వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఈ రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో అద్బుత ప్రదర్శనతో గత ఏడాది కంటే ఎక్కువ సంఖ్యలో పతకాలను కైవసం చేసుకోవడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని. ఇదే ప్రదర్శన రాబోవు రోజుల్లో కనబర్చాలని, ముఖ్యంగా జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి తప్పక సహకారం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు దార కవిత, అంకిత్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి, శ్రీనివాస్, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, జితేందర్ రెడ్డి, మధుసూదన్, అంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఇన్స్పెక్టర్ శుకూర్, ఆర్.ఎస్.ఐ శరత్, మణి కృష్ణ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.


# ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు



**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో సోమవారం ఉదయం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. శ్యాంపూర్ వద్ద ఇరుకు వంతెన వద్ద బస్సు అదుపుతప్పి వాగులో పడింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి ప్రయాణికులను బస్సు నుంచి బయటకు తీసి 108 కు ఫోన్ చేసి ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 32మంది ఉన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆర్టీసీ బస్సు కండక్టర్ చెయ్యి విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మరో 10 మందికి గాయాలయ్యాయి. ఇరుకు వంతెనలపై ప్రతి ఏడాది ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఇదే బ్రిడ్జి వద్ద పదుల సంఖ్యలో వాహనాలు పడినప్పటికీ అధికారులు వెడల్పు వంతెనల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఉట్నూర్ ఆసిఫాబాద్ రహదారి సైతం గుంతల మయంగా మారి రెండేళ్లుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు వంతెనలు ఉట్నూర్ ఆసిఫాబాద్ రహదారి గురించి కథనం ప్రసారం చేసింది. అప్పటికి కొంత మేర అధికారులు గుంతలు పూడ్చారు. కానీ భారీ వర్షాల కారణంగా మళ్లీ ఎక్కడిక్కడ రహదారులు గుంతల మయంగా మారాయి. ఇరుకు వంతెనలు అలాగే ఉన్నాయి. ఖీడః శాఖ, ప్రభుత్వం ఇప్పటికైనా ఇరుకు వంతెనలు కూల్చి వెడల్పు వంతెనల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం శ్యామ్పూర్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే మంత్రి స్పందించి ఆదిలాబాద్ జిల్లా ఆదికాకారులతో మాట్లాడారు. సహాయక చర్యలు, గాయపడిన ప్రయాణికులకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీశారు. తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆదిలాబాద్ జిల్లాలో ఉదయం ఉట్నూరు మండలం శ్యామ్ పూర్ లో అసిఫాబాద్ డిపోకు చెందిన టూ20ు 9369 ఆర్టీసీ బస్సు బ్రిడ్జి పై నుండి కింద పడడంతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాల పై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెల్లవారుజామున ఇరుకైన శ్యామ్ పూర్ బ్రిడ్జి పై ప్రొటెక్షన్ వాల్ లేకపోవడంతో ఘటన జరిగినట్లు ప్రాథమికంగా వెల్లడించారు.ఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ,ఎస్పీ తో పోన్ లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ గాయపడిన క్షత్రగాతులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటన స్థలంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ఆర్టీసీ అధికారులు ఆర్ఎం, డీఎంలు పర్యవేక్షిస్తున్నారు.

# 25 నుంచి ఇంటర్ పరీక్షలు



**హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఈ పరీక్షల నిర్వహణపై ఇంటర్ బోర్డు సెక్రటరీ, ఐఏఎస్ అధికారి కృష్ణాదిత్య కీలక వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాబోతున్నారు. ఇందులో మొదటి సంవత్సరం నుంచి 4,89,126 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,07,949 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1,495 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 404 ప్రభుత్వ కళాశాలలు, 221 ఎయిడెడ్ కాలేజీలు, 863 ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో పాటు 7 ఇతర విద్యా సంస్థలను సెంటర్లుగా ఎంపిక చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రైవేట్ కాలేజీల్లో అధికంగా సెంటర్లు ఉండగా, మిగిలిన జిల్లాల్లో ఎక్కువగా ప్రభుత్వ కళాశాలలనే ప్రాధాన్యతలోకి తీసుకున్నారు. మాస్ కాపీయింగ్కు ఏమాత్రం అవకాశం లేకుండా దాదాపు 30 వేల సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించబోతున్నామని, ప్రతి సెంటర్పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణాదిత్య తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఆయన సూచించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని... కానీ, ఆ ఆందోళన వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని, అందుకే నిర్ణీత సమయానికి హాజరుకావాలని కోరారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులను బయటకు పంపమని, పరీక్షా పత్రాలను కూడా అప్పటి వరకు బయటకు తీసుకెళ్లకూడదని చెప్పారు. ఏదైనా అవాంఛనీయ ఘటనలు లేదా మాల్ ప్రాక్టీస్ జరిగితే నిర్ణయం తీసుకోవడానికి ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు.ఇక హాల్ టికెట్ల విషయంలో తలెత్తిన వివాదాలపై కూడా ఆయన స్పష్టతనిచ్చారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా, అందరికీ హాల్ టికెట్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు కూడా ఇప్పటికే హాల్ టికెట్లు జారీ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28,500 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో ఉంటారని, విద్యుత్, రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు కృష్ణాదిత్య వెల్లడించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు జిల్లా ఎస్పీ డి.జానకి,

**మహబూబ్ నగర్ :** జిల్లా ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.జానకి, తెలిపారు. సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ గారు స్వయంగా కలుసుకుని వారి సమస్యలను క్షుణ్ణంగా విని స్పందించారు. ఈ సందర్భంగా మొత్తం 19 ఫిర్యాదులు స్వీకరించగా, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత అధికారులకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని అంశాలపై ఎస్పీ గారు స్వయంగా సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం అత్యంత ముఖ్యం అని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం లేదా నిర్లక్ష్యం సహించబడదని తెలిపారు. ప్రతి ఫిర్యాదు దారునికి గౌరవప్రదంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం మరియు బాధ్యతాయుత వైఖరి పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలకు సమయానికి స్పందించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసం మరింత బలపడుతుందని, ఫిర్యాదుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం తమ విధి మరియు బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా: వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్ :** కామారెడ్డి లో కాంగ్రెస్– బిజెపి నేతల మధ్య వివాదం ముదిరింది. కాంగ్రెస్ నేతలు, బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి కామారెడ్డిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో వివాదం చోటు చేసుకుంది. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్ కు వెంకటరమణారెడ్డి బయలు దేరారు. డిగ్రీ కళాశాల అంశంపై కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వనున్నారు. తాము కూడా కలెక్టరేట్ కు వస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిముందు పోలీసులు బందోబస్తు ఉంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు కబ్జాకు గురవుతున్నాయని వెంకటరమణారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీకి సవాల్ విసిరారు. తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని, డిగ్రీ కాలేజీ భూముల్లో ఒక్క గజం ఆక్రమించినా రాజీనామా చేస్తానని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ఎవరు రెచ్చగొడుతున్నారో పోలీసులకు తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ టిఐ కింద కాలేజీ భూముల వివరాలు అడిగానని, పూర్తి వివరాలు వచ్చాక.. అందరి సంగతి చూస్తానని కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు

## ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. బ్రిడ్జి పై నుంచి ఆర్టీసీ బస్సు

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉట్నూరు మండలం శ్యామ్పూర్లో సోమవారం ఉదయం బ్రిడ్జి పై నుంచి ఆర్టీసీ బస్సు కింద పడింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు.ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సును ఆసిఫాబాద్ డిపోనకు చెందినదిగా గుర్తించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో యాదగిరీశుడు భక్తుఇలకు దర్శనం

**యదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణే ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు.భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సిద్దిపేట :** స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం క్రీడలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సిద్దిపేట కమిషనరేట్ పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచిందని కమిషనర్ ప్రశంసించారు.ఈ పోటీల్లో మన సిద్దిపేట విభాగం:3 బంగారు పతకాలు2 వెండి పతకాలు7 కాంస్య పతకాలుమొత్తం 12 పతకాలను సాధించి కమిషనరేట్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.నిరంతరం విధులతో ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బందికి క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వల్ల తోటి సిబ్బందిలో స్ఫూర్తిని నింపుతాయని, మైదానంలో ఆడే శారీరక క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. అధికారులు మరియు సిబ్బంది సమయాన్ని వృథా చేసే, ఆర్థికంగా నష్టపరిచే ఆన్లైన్ బెట్టింగ్ యాప్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆకర్షితులు కావద్దని, అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

**విజయవాడ :** భారతీయజనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ పివిఎన్ మాధవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపికృష్ణ ఆదేశాల మేరకు బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఓబీసీమోర్చా అధ్యక్షులు కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆధ్వర్యంలో శ్రీ సంత్ గాడ్గే బాబా గారి 150 వ జయంతిని పురస్కరించుకొని (23-2-2026)సోమవారం ఉదయం 8 గంటలకు కృష్ణలంక దోబిఘాట్ విజయవాడ నందు భారతీయజనతాపార్టీ నాయకులు సంత్ గాడ్గే బాబాగారి చిత్రపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి ,దోబిఘాట్ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ,తదనంతరం దోబిఘాట్ లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న రజక కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ 20 వ శతాబ్దపు సంఘ సంస్కరణ ఉద్యమానికి సహకరించిన గొప్ప వ్యక్తులలో బాబా గాడ్గే ఒకరని. కానీ చరిత్రకారులు అతనికి తగిన ప్రాధాన్యత ఇవ్వ లేదని, మహారాష్ట్రలోని షెంగావ్ అనే చిన్న పల్లెటూరులో కులవృత్తి చేసుకొని జీవించే రజక కుటుంబంలో 1876 ఫిబ్రవరి 23న జన్మించిన దేబుజీ ఝింగ్రాజీ జనోర్కర్ కాలగమనంలో గాడ్గే బాబా అయ్యారని,ఈయన బాల్యం పేదరికపు కష్టాలతో మొదలైందని, ఆధ్యాత్మిక భావనతో పేదరికాన్ని అనుభవిస్తూ కూడా పేదల పక్షాన నిలబడిన గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గే గారని ఆయన వివరించారు.

## క్రీడాకారులకు అండదండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**రామగుండం :** క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఈ మేరకు సింగరేణి గోదావరిఖని సింగరేణి స్టేడియంలో జరుగుతున్న రామగుండం ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# బిజినెస్

## ట్రేడ్ డీల్ వాయిదా

**భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై పునరాలోచన**

**యూఎస్ సుప్రీంకోర్టు తీర్పుతో అనిశ్చితి**



**న్యూఢిల్లీ :** భారతదేశం-అమెరికా మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఫిబ్రవరి 23న వాషింగ్టన్‌లో ప్రారంభం కావాల్సిన చర్చలు వాయిదా పడ్డాయి. ఒప్పందంలో భాగంగా జరగాల్సిన ప్రధాన సంధానకర్తల కీలకమైన సమావేశం సోమవారం ప్రారంభం కావాల్సి ఉంది. ట్రంప్‌నకు వ్యతిరేకంగా అమెరికా సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు, తర్వాత ప్రకటించిన కొత్త పన్ను విధానాలు అనిశ్చితిని పెంచాయి. దీంతో సమావేశం వాయిదా పడింది. దర్పన్ జైన్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్, అతని బృందం సమావేశం కావాల్సి ఉంది. ఫిబ్రవరి 20న, ట్రంప్ పరిపాలన విధించిన దిగుమతి పన్నులు రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.దీని తర్వాత, ఫిబ్రవరి 24 నుంచి అన్ని దేశాలపై కొత్తగా 10 శాతం పన్ను విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. మరుసటి రోజు దాన్ని 15 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ కొత్త పరిస్థితులు ఆర్థిక వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తాయో అస్పష్టంగా ఉంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులపై విస్తృత సుంకాలు విధించే అధికారాన్ని అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసినప్పటికీ, భారతదేశంతో వాణిజ్య ఒప్పందంలో మార్పు ఉండదని ట్రంప్ వెల్లడించారు. ఒప్పందం ప్రకారం భారతదేశం నుంచి వచ్చే వస్తువులపై విధించిన 18 శాతం సుంకం కొనసాగుతుందని కూడా ఆయన పునరుద్ఘాటించారు.


## క్రెడిట్ కార్డు యూజర్లకు అలర్ట్

**గడువు కంటే ముందే బిల్లు చెల్లిస్తే లాభమా? నష్టమా?**

ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా?బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి ఐదీఐ్న స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉం టుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చు.గడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ ఐదీఐ్న స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది.

# సాంకేతిక ప్రగతి వెనుక పొంచి ఉన్న నీటి గండం!

**న్యూఢిల్లీ :** కృత్రిమ మేధ...అదే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. ఇప్పుడు ఎవరి నోట విన్నా వినిపిస్తున్న పేరు. ఇప్పటికే అనేక ఐటీ కంపెనీలు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నాయి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక సదస్సులు, సమావేశాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలోనూ దీనిపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. దీనికి ప్రధాని నరేంద్రమోడీ సహా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు పలు రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. పలు దేశాలకు చెందిన ఏఐ సంస్థల అధినేతలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థల మధ్య వేలకోట్ల రూపాయలు విలువైన ఒప్పందాలు జరిగాయి. ఇదంతా నాణేనికి ఓ వైపు.మరోవైపు ఏఐ చేస్తున్న పర్యావరణ విధ్వంసం ప్రపంచానికి ఆందోళన కలిగిస్తుంది. భారీగా ఏర్పాటు చేసే ఏఐ డేటా సర్వర్లు శీతల వాతావరణంలోనే పనిచేస్తాయి. వాటిని చల్లబర్చేందుకు బిలియన్ల కొద్దీ గ్యాలన్ల తాజా నీటిని వినియోగిస్తారు. దీనివల్ల మానవాళికి తాగునీటి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం పొంచి ఉందని ఐటీరంగ నిపుణులు చెప్తున్నారు. కరువు కాటకాలతో విలవిలల్లాడే ప్రాంతాల్లో ఏఐ సర్వర్లను ఏర్పాటు చేస్తే, అక్కడి ప్రజలకు మరిన్ని నీటి కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.చల్లదనం ఎందుకు?డేటా సెంటర్లకు చల్లదనం అవస రాన్ని సాంకేతిక నిపుణులు చక్కగా విశ్లేషించారు. కంప్యూటర్లు తీవ్రమైన వేడిని ఉత్పత్తి చేస్తాయి. మీరు ఏఐని ఒక కవిత రాయమనో లేదా ఓ చిత్రాన్ని గీయమనో అడిగితే ఒకేసారి వేలాది ప్రాసెసర్లు పనిచేయాల్సి ఉంటుంది. ఫలితంగా తీవ్రమైన థర్మల్ ఎనర్జీ వెలువడుతుంది. ఆ వేడికి కోట్లాది రూపాయలు ఖరీదు చేసే యంత్రాలు కరిగిపోయే ప్రమాదం ఉంది. దానిని నివారించేందుకే డేటా కేంద్రాలు కూలింగ్ టవర్లను ఉపయోగిస్తాయి. ఈ వ్యవస్థలు ఆవిరైపోయే చల్లదనం ద్వారా పనిచేస్తాయి. వేడిగా ఉన్న ఉపరితలాలపై నీటిని వెదజల్లడం ద్వారా వాతావరణాన్ని చల్లబరుస్తారు. ఈ నీటిలో 80 శాతం ఆవిరి రూపంలో వాతావరణంలో కలిసి పోతుంది. ఆవిరిని రీసైక్లింగ్ చేయలేము కాబట్టి అది స్థానిక నీటి చక్రం నుంచి అదృశ్యమైపోతుంది. అంటే దీనర్థం ఏమిటి? ప్రతి రోజూ మిలియన్ గ్యాలర్ల నీరు ఆవిరైపోతుంది కానీ అందులో ఒక్క చుక్క కూడా తిరిగి ఉపయోగపడదు.రీసైక్లింగ్ నీరు వాడితే...టెక్ కంపెనీలు రీసైక్లింగ్ నీరును లేదా కాలుష్య కారక వ్యర్థ జలాలను ఉపయోగించుకోవచ్చు కదా అనే ప్రశ్న సహజం. కానీ నీటిలో సహజంగానే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. శీతలీకరణ ప్రక్రియ ద్వారా నీరు ఆవిరై పోతుంది. అంటే ఈ ఖనిజాలు మరింతగా కేంద్రీకృత మవుతాయన్న మాట. చివరికి అవి లైమ్‌స్కేల్ (గట్టి సున్నపు నిక్షేపం. ఇది తరచుగా వేడి నీటి కోసం ఉపయోగించే బాయిలర్లు, పైపుల లోపల పేరుకుపోతుంది) అనే గట్టి పెంకును ఏర్పరుస్తాయి. ఇది చాలా హానికరమైనది. మందపాటి దుప్పటి మాదిరిగా పనిచేస్తూ వేడిని బంధిస్తుంది. పంపులలో ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. రీసైకిల్ చేసిన నీటిలోని ఖనిజాలు ఏఐ డేటా సెంటర్లలోని ఉష్ణ వినిమయాలను నష్టపరుస్తుంది. రీసైకిల్ చేసిన నీటిలో సహజంగానే ఖనిజాలు అధికంగా ఉంటాయి. కాబట్టి అది మొదటి నుంచే తన ప్రభావాన్ని చూపుతుంది. ఆ నీటిని సురక్షితంగా ఉపయోగించాలంటే కంపెనీలు పెద్ద ఎత్తున ఆన్-సైట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమెరికాలో ఒక శాతం కంటే తక్కువ నీరే రీసైక్లింగ్ అవుతోంది. రీసైక్లింగ్ అయిన నీటిని పారిశ్రామిక ప్రాంతాలకు అందించే మౌలిక సదుపాయాలు కూడా అనేక నగరాలలో లేవు. కాబట్టి రీసైక్లింగ్ నీటితో పోలిస్తే డేటా సెంటర్లకు మంచి నీరే చౌకగా లభిస్తోంది.చల్లదనం ఉంటేనే పనిచేస్తాయిడిజిటల్ ప్రపంచం ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎందుకు సజావుగా నడుస్తోందో ఎప్పుడైనా ఆలోచించారా? భారీ గిడ్డంగులలో నిరంతరం పని చేసుకుంటూపోతున్న



సర్వర్లే దీనికి కారణం. అయితే అలా పనిచేస్తూ పోవాలంటే చల్లదనం అవసరం. గూగుల్ కంపెనీకి చెందిన డేటా సెంటర్లు ఒక సంవత్సర కాలంలో 6.1 బిలియన్ గ్యాలన్ల తాజా నీటిని వినియోగించుకున్నాయని ఆ సంస్థకు చెందిన పర్యావరణ నివేదిక (2024) తెలిపింది. నీటి వినియోగం యదార్థమేనని ఆ టెక్ దిగ్గజ సంస్థ అంగీకరించింది. 2014తో పోల్చినప్పుడు గూగుల్ డేటా సెంటర్లు 2023లో వాడుకున్న నీటి వినియోగం 17 శాతం పెరిగింది. అదే సమయంలో విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని ఆ నివేదిక తెలియజేసింది.

సముద్రంలో నీటి చుక్క కాదుఈ నీటి వినియోగాన్ని కేవలం సముద్రంలో ఓ నీటి చుక్కగా చూడకూడదు. అమెరికా నైరుతి ప్రాంతంలో ఉన్న 41 గోల్ఫ్ కోర్సులకు నీటి పారుదల సౌకర్యం కల్పించేందుకు ఏటా ఎంత నీరు అవసరం అవుతుందో ఆ పరిమాణంలో నీటిని గూగుల్ డేటా సెంటర్లు వాడుకుంటున్నాయి. కృత్రిమ మేధ దిశగా సాంకేతిక పరిజ్ఞానం పరివర్తన చెందుతున్న తరుణంలో సర్వర్ల నీటి 'దాహాన్ని' తీర్చడం నానాటికీ కష్టమవుతోంది.పర్యావరణంపై ప్రభావంకృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం కోసం డేటా సెంటర్లు మంచి నీటిని అధిక పరిమాణంలో వినియోగించడం పర్యావరణవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. మోర్గాన్ స్టాన్లే నివేదిక ప్రకారం ఏఐ డేటా సెంటర్ల నీటి వినియోగం 2028 నాటికి 11 రెట్లు పెరుగుతుంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లోనే డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఏఐ సర్వర్లను చల్లగా ఉంచడం కోసం మంచి నీటికి పెరుగుతున్న డిమాండ్ కరువు పీడిత ప్రాంతాలలో నీటి సరఫరాకు ముప్పును కలిగిస్తోంది. కృత్రిమ మేధ మన జీవితాలతో పెనవేసుకుపోతున్న కొద్దీ మనకు అత్యంత విలువైన సహజ వనరులపై ఒత్తిడి మరింత తీవ్రమవుతోంది.

# ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ.590 కోట్ల మోసం

ముంబయి: హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆదివారం వెల్లడించింది. బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఈ విషయాన్ని వెల్లడించడంతో పాటు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. చండీగఢ్‌లోని ఒక శాఖలో కొంతమంది ఉద్యోగులు హరియాణా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాల్లో ప్రాథమికంగా అనధికారిక, మోసపూరిత కార్యకలాపాలు నిర్వహించినట్లు గుర్తించినట్లు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ పేర్కొంది. ఇతర వ్యక్తులు/సంస్థలు/కౌంటర్‌పార్టీలు కూడా ఇందులో భాగమయ్యే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం మోసం విలువను రూ.590 కోట్లుగా అంచనా వేసింది.తదుపరి సమాచారం, క్లెయిమ్‌ల ధ్రువీకరణ, రికవరీల ఆధారంగా తుది మొత్తాన్ని నిర్ణయిస్తామని వివరించింది. హరియాణా ప్రభుత్వ విభాగం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌తో బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహిస్తోందని.. రుణదాతకు వెల్లడించని తేదీన క్లోజర్, బ్యాలెన్స్ బదిలీ కోసం మరొక బ్యాంకుకు అభ్యర్థన అందిందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. ఈ ప్రక్రియలో ఖాతాలోని బ్యాలెన్స్‌తో పోలిస్తే, పేర్కొన్న మొత్తంలో వ్యత్యాసం కనిపించింది. అలాగే ఈ నెల 18 నుంచి హరియాణా ప్రభుత్వ సంస్థల ఇతర ఖాతాల్లో కూడా ఇలాంటి సమస్యలు గమనించినట్లు వివరించింది.




# భారీ ఓటమితో మైనస్‌లో టీమిండియా..

# సెమీస్ బెర్తుపై ఉత్కంఠ!

# స్పోర్ట్స్

లీగ్ దశలో ఓటమెరుగని భారత జట్టు కీలకమైన సూపర్ 8లో మాత్రం ఘోరంగా విఫలమైంది. దక్షిణాఫ్రికా టాపార్డర్ జోరుకు కళ్లెం వేసి.. మధ్యలో పట్టు సడలించి.. ఆఖర్లో పంజా విసిరిన టీమిండియా.. ఛేదనలో మాత్రం తేలిపోయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఉ ఫ్ మనిపిస్తుందనుకుంటే.. సమిష్టి వైఫల్యంతో సఫారీలకు సరెండరైంది. ఊహించని విధంగా సూర్యకుమార్ యాదవ్ సేన పోరాడకుండానే మ్యాచ్‌ను అప్పగించేసిందనే బాధ అభిమానులను వెంటాడుతోంది. 76 పరుగుల తేడాతో ఓడిన కారణంగా నెట్ రన్‌రేటు మైనస్‌లో ఉంది. ఈ పరిస్థితుల్లో భారత్ సెమీస్ చేరడంపై సందిగ్ధం నెలకొంది. గ్రూప్ ఏ నుంచి టేబుల్ టాపర్‌గా సూపర్ 8లో అడుగుపెట్టిన భారత జట్టును నేలకు దించింది దక్షిణాఫ్రికా. ప్రస్తుతం భారత్ నెట్‌రన్‌రేటు మైనస్(-3.800)లో ఉంది. చివరి రెండు మ్యాచుల్లో భారీ తేడాతో గెలిస్తేనే సెమీస్ అవకాశాలుంటాయి. ఫిబ్రవరి 26న చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో.. మార్చి 1న వెస్టిండీస్‌తో సూర్యకుమార్ సేన తలపడనుంది. ఈ రెండు జట్లను ఓడిస్తే నాలుగు పాయింట్లతో టీమిండియా రేసులో ఉంటుంది. కానీ, లీగ్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించిన జింబాబ్వేను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ కెప్టెన్ సికిందర్ రజా.. పేసర్లు ముజరబని, ఎవాన్స్, స్పిన్నర్ గ్రీవ్స్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. సెమీస్‌పై కన్నేసిన ఆఫ్రికా జట్టును ఓడించడం అసాధ్యమని చెప్పలేం కానీ.. సమిష్టిగా రాణిస్తేనే అది సాధ్యమవుతుంది. అలానే.. వెస్టిండీస్ సైతం సమిష్టిగా



రాణిస్తూ మాతో కష్టమే హెచ్చరికలు పంపుతోంది. షాయ్ హోప్ సారథ్యంలో ప్రమాదకరంగా పరిణమిస్తున్న విండీస్.. మూడో కప్ వేటలో పక్కాగా ఆడుతోంది. లీగ్ దశలో ఇంగ్లండ్‌ను ఓడించిన కరీబియన్ జట్టుపై భారత్‌కు మెరుగైన రికార్డే ఉంది. సో.. కచ్చితంగా ఓడిస్తేనే టీమిండియాకు సెమీస్ అవకాశాలుం టాయి. రెండుకు రెండు గెలవడమే కాకుండా దక్షిణాఫ్రికా తదుపరి మ్యాచుల ఫలితాలు కూడా కీలకం కానున్నాయి. జింబాబ్వే, వెస్టిండీస్‌తో సఫారీ టీమ్ ఓడాలి. అప్పుడు సూర్యకుమార్ సేన సెమీస్ బెర్తుకు దగ్గరవుతుంది. ఒకవేళ.. సఫారీ టీమ్ రెండు మ్యాచుల్లోనూ గెలిస్తే.. గ్రూప్ ఏ నుంచి రెండో స్థానం కోసం జింబాబ్వే, విండీస్, భారత్ మధ్య తీవ్ర పోటీ నెలకొంటుంది.

**బెడిసికొట్టిన సుందర్ ప్రయోగం..!**

డిఫెండింగ్ ఛాంపియన్‌గా టీ20 వరల్డ్‌కప్ బరిలో నిలిచిన భారత జట్టు అంచనాలకు తగ్గట్టే లీగ్ దశను అజేయంగా ముగించింది. నాకౌట్‌లోనూ దక్షిణాఫ్రికాను చిత్తు చేస్తుందని అందరూ అనుకున్నారు. ఎందుకంటే.. ప్రపంచకప్‌లో సఫారీలపై 5-2 విజయాల రికార్డు ఉంది. కానీ, అహ్మదాబాద్‌లో భారత క్రికెటర్ల ఆట లయ తప్పింది. అక్షర్ పటేల్‌ను తప్పించి తుది జట్టులోకి సుందర్‌ను తీసుకోవడం బెడిసికొట్టగా.. తొలి ఓవర్లోనే ఇషాన్ కిషన్ డకౌటవ్వడం.. ఆపై యాన్సెన్ తొలి బంతికే తిలక్ వర్మను వెనక్కి పంపడంతో భారత్ ఒత్తిడిలో పడింది. 6, 4తో టచ్‌లోకి వచ్చినట్టే కనిపించిన అభిషేక్ శర్మ సైతం పవర్ ప్లేలోనే వెనుదిరిగాడు. చూస్తుండగానే మూడు వికెట్లు పడిన వేళ.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలు బ్యాట్ ఝులిపించి ప్రొటీస్ బౌలర్లపై పైచేయి సాధించలేదు. బుమ్రా, అర్ష్‌దీప్ విజృంభణతో 20కే మూడు వికెట్లు పడిన సఫారీ టీమ్‌ను డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసక ఆటతో ఆదుకున్నట్టు సూర్య, పాండ్యా భారత్‌ను గట్టెక్కించలేదు. వీరూ పెద్ద షాట్లకు యత్నించక సింగిల్స్ తీస్తూ ఉండడంతో మ్యాచ్ చేజారుతూ వచ్చింది. వీరిద్దరూ ఔటయ్యాక రింకూ సింగ్ సిక్సర్‌తో ఆశలు రేపినా.. తర్వాత బంతికే వికెట్ ఇచ్చేశాడు. వరల్డ్‌కప్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్న ఈ ఐపీఎల్ స్టార్ ఆదుకుంటాడనుకుంటే ఉసూరుమనిపించాడు. శివం దూబే(43) ఒంటరి సైనికుడులా పోరాడినా సరిపోలేదు. ఫలితంగా.. 111కే కుప్పకూలిన టీమిండియా.. 76 పరుగుల తేడాతో ఓడింది.

## దక్షిణాఫ్రికా పర్యటనకు ఆస్ట్రేలియా..

## ఆ వివాదం తర్వాత ఎనిమిదేళ్లకు..!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా సుదీర్ఘ విరామం తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. సాండ్‌పేపర్‌గేట్ వివాదం తర్వాత ఎనిమిదేళ్లకు ఆసీస్ ఆ దేశంలో అడుగుపెట్టనుంది. రెండు ఫార్మాట్ల సిరీస్‌లో ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని కంగారూ టీమ్ సఫారీలతో తలపడనుంది. ఇరుజట్ల మధ్య మొదట వన్డే, ఆపై టెస్టు సిరీస్ జరుగనుంది. రెండు దేశాల బోర్డులు సోమవారం ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. డబ్ల్యూటీసీలో ఆస్ట్రేలియా సెప్టెంబర్‌లో కీలకమైన సిరీస్ ఆడనుంది. దక్షిణాఫ్రికాతో మూడు టెస్టుల్లో కమిన్స్ సేన అమీతుమీ తేల్చుకోనుంది. సఫారీలపై 2018లో సాండ్‌పేపర్ గేట్ వివాదం తర్వాత ఆసీస్ జట్టుకు ఇదే తొలి పర్యటన. అప్పుడు స్టీవ్ స్మిత్ సారథ్యంలో ఆడిన కంగారూలు.. కేప్‌టౌన్ టెస్టులో అనూహ్యంగా వివాదంలో చిక్కుకున్నారు. కామెరూన్ బాన్‌క్రాఫ్ట్ బంతి ఆకారాన్ని మార్చేందుకు సాండ్ పేపర్‌తో రుద్దడం వీడియోల్లో రికార్డైంది. అతడికి కెప్టెన్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ సహకరించారు. దాంతో.. ఈ ముగ్గురిపై ఆస్ట్రేలియా క్రికెట్ నిషేధం విధించింది.

విచారణ అనంతరం స్మిత్, వార్నర్ ఏడాదిపాటు సస్పెండ్ అయ్యారు. బాన్‌క్రాఫ్ట్ 9 నెలలు ఆటకు దూరమయ్యాడు. ఈ ఘటనతోనే స్మిత్ కెప్టెన్సీ పోగుట్టుకోగా.. టిమ్ పైన్ నయా సారథిగా ఎంపికయ్యాడు. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఆసీస్ మళ్లీ కేప్‌టౌన్‌లో టెస్టు మ్యాచ్ ఆడనుంది. అప్పుడు జట్టు సభ్యులైన కమిన్స్, లియన్, మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లు ఈసారి కూడా ఆడబోతున్నారు.

## బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం!




బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) సంచలన నిర్ణయం తీసుకుంది. మాజీ క్రికెటర్ మొన్‌జురుల్ ఇస్లాంపై వేటు వేసింది. తమ పరిధిలోకి వచ్చే క్రికెట్ సంబంధిత వ్యవహారాలన్నింటికీ దూరంగా ఉండాలని అతడిని ఆదేశించింది. ఈ మేరకు అతడిపై నిషేధం విధిస్తూ ప్రకటన జారీ చేసింది. అసలేం జరిగిందంటే.. ప్రపంచకప్-2022 సందర్భంగా మొన్‌జురుల్ ఇస్లాం తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ బంగ్లా మహిళా క్రికెట్ జట్టు నాటి కెప్టెన్ జహనారా ఆలం సంచలన ఆరోపణలు చేసింది.

**స్వతంత్ర విచారణ కమిటీ**

ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన బోర్డు.. ఆదివారం తమ తుది నిర్ణయాన్ని వెల్లడించింది. షేర్-ఏ- బంగ్లా నేషనల్ క్రికెట్ స్టేడియంలో సమావేశమైన బోర్డు సభ్యులు.. స్వతంత్ర విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించారు. జహనారా ఆరోపించినట్లుగానే మొన్‌జురెల్‌కు సంబంధించి తమకు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు కమిటీ పేర్కొంది. ఈ నేపథ్యంలో.. "బీసీబీ నియమించిన స్వతంత్ర విచారణ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు... మహిళా జట్టు కెప్టెన్ జహనార ఆలం ఆరోపణలు నిజమేనని తేలాయి.

**నిషేధం విధిస్తున్నాం**

ఈ క్రమంలో మొన్‌జురుల్ ఇస్లాంపై నిషేధం విధిస్తున్నాం. బీసీబీ పరిధిలోని క్రికెట్ సంబంధిత వ్యవహారాలతో ఇకపై అతడికి ఎలాంటి సంబంధాలు ఉండవు. కమిటీ చేసిన సిఫారసులను బీసీబీ సమీక్షిస్తుంది. ఈ విషయంలో అదనపు చర్యలకు సంబంధించి త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తాం" అని బీసీబీ తమ ప్రకటనలో పేర్కొంది. కాగా బంగ్లాదేశ్ మహిళల జట్టు సెలక్టర్, మేనేజర్‌గా మొన్‌జురుల్ వ్యవహరించాడు. గతేడాది జూన్ 30న అతడి పదవీకాలం ముగిసింది. ఇదిలా ఉంటే.. మహిళా జట్టు సెలక్షన్ ప్యానెల్ చైర్మన్ ఘూజి ఆష్రఫ్ హొసేన్ పదవీకాలాన్ని నెల రోజుల పాటు పొడిగిస్తున్నట్లు బీసీబీ ఈ సందర్భంగా వెల్లడించింది. ఘూజి స్థానాన్ని త్వరలోనే భర్తీ చేస్తామని.. అందుకోసం కాస్త సమయం పడుతుంది కాబట్టే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.


**చారిత్రాత్మక ముందుడుగు**

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చారిత్రాత్మక? ముందడుగు వేసింది. మహిళల క్రికెట్‌ను ప్రోత్సహించే క్రమంలో వుమెన్ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (ఔబ్రీూ) నిర్వహణకు పచ్చజెండా ఊపింది. తొలి ఎడిషన్‌కు ఏప్రిల్ 4- 14 వరకు షెడ్యూల్ ఫిక్స్ చేయగా.. బోర్డు ఇందుకు ఆమోదముద్ర వేసింది. ఢాకా, ఛట్టోగ్రామ్ వేదికగా ఈ మ్యాచ్‌లు జరుగనున్నాయి.



## విజయ్ సేతుపతి-సాయిపల్లవి కాంబో వచ్చేస్తుంది.. వివరాలివే

మణిరత్నం సినిమాలంటే క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి రొమాంటిక్ డ్రామా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను మణిరత్నం ముందుగా శింబుతో కానీ ధ్రువ్ విక్రమ్‌తో కానీ అంతా చేస్తాడనుకున్నారు. కానీ అనూహ్యంగా ఈ ప్రాజెక్ట్ కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి చేతిలోకి వెళ్లింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర కథనాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇందులో సాయిపల్లవి హీరోయిన్‌గా నటించనుంది. తాజా టాక్ ప్రకారం ఇప్పటికే ఏఆర్ రెహమాన్ టీం కొన్ని ట్రాక్స్ కూడా కంపోజ్ చేసిందట. విజయ్ సేతుపతి ప్రస్తుతం చేస్తున్నసినిమాలు పూర్తవగానే.. మణిరత్నం ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ మూవీ అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. 2025లో థగ్‌లైఫ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన మణిరత్నానికి ఈ మూవీ భారీ నిరాశనే మిగిల్చింది. విజయ్ సేతుపతి ప్రస్తుతం జైలర్ 2తోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. సాయిపల్లవి జుని ణఅఅతోపాటు ధనుష్‌తో ణ55, రామాయణ పార్ట్ 1, రామాయణ పార్ట్ 2లలో నటిస్తోంది.




## నాని 'ది ప్యారడైజ్' టైటిల్ సాంగ్ ప్రోమో

నాని కొత్త సినిమా 'ది ప్యారడైజ్' నుంచి టైటిల్ సాంగ్ ప్రోమో వచ్చేసింది. ఆయా షేర్... అంటూ వందలాదిమంది డ్యాన్సర్లతో నాని వేసిన స్టెప్పులకు అదిరిపోయేలా అనిరుధ్ రవిచందర్ సంగీతం ఉంది. కాసర్ల శ్యామ్ కుమార్ రచించిన ఈ పాటను అడ్డుల జంగిరెడ్డి, ఆకునూరి దేవయ్య, అనిరుధ్ రవిచందర్ ఆలపించారు. ఫిబ్రవరి 24న పూర్తి సాంగ్‌ను విడుదల చేస్తామని ప్రోమోలో ప్రకటించారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మోహన్‌బాబు, సంపూర్ణేశ్‌బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి నటిస్తున్నారు. భారతీయ భాషలతోపాటు ఇంగ్లిష్, స్పానిష్‌లో ఆగష్టు 21న ఈ మూవీ విడుదల కానుంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రంలో నాని ఒక ప్రేత్యకమైన గెటప్‌లో కనిపించనున్నారు. మొదటి సాంగ్ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్రవర్గాలు ఇప్పటికే తెలిపాయి.

## నేచురల్ స్టార్ సరసన బాలీవుడ్ బ్యూటీ?

నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' అనే హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, 'ఓజీ' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో నాని ఓ స్టైలిష్ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీ, సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ (రాజఖ)లో భాగమని సమాచారం. ఈ కాంబినేషన్ ప్రకటించగానే అభిమానుల్లో భారీ ఎగ్జైట్మెంట్ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బాలీవుడ్ సెన్సేషన్ తృప్తి డిమ్రీ పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమె సందీప్ రెడ్డి వంగా- ప్రభాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న స్పిరిట్‌లో నటిస్తోంది. ఒకవేళ 'బ్లడీ రోమియో'లో కూడా ఆమె ఓకే అయితే, ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా అవుతుంది. 'యానిమల్ ' చిత్రంతో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి, నాని సరసన నటిస్తే ఆ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ రావడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు.



## శ్రీలీలని పలకరిస్తున్న వరుస ఫ్లాపులు.. అయిన కూడా ఏకంగా స్టార్ హీరో సరసన ఛాన్స్?

సౌత్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్లలో అచ్చ తెలుగమ్మాయిగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఎనర్జీ, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తక్కువ సమయంలోనే ఆమె మంచి గుర్తింపు సంపాదించింది. రవితేజతో చేసిన ధమాకా ద్వారా తెలుగులో తొలి భారీ హిట్ అందుకున్న ఈ బ్యూటీ, హిట్లు--ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా ఛాన్సులు దక్కించుకుంటూ బిజీగా మారింది. తన టాలెంట్‌తో నిర్మాతల దృష్టిని ఆకర్షిస్తూ కమర్షియల్ సినిమాల్లో ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించిన శ్రీలీల, మాస్ ఎంటర్‌టైనర్ల నుంచి లవ్ స్టోరీల వరకు విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను విస్తరించుకుంటోంది. ఇదే సమయంలో కోలీవుడ్‌పైనా దృష్టి సారించింది. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన పరాశక్తి చిత్రంతో తమిళ ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, అక్కడ కూడా అవకాశాలు అందుకుంటోంది. ఇక తాజాగా ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియాసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ణ55' (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వండ్ బార్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో సాయి పల్లవి కూడా కీలక పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా ద్వారా కోలీవుడ్‌లో తన స్థానం మరింత బలపరచుకోవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ విషయంలో శ్రీలీల పేరు గట్టిగా వినిపిస్తోంది. తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా తెరకెక్కనున్న కొత్త చిత్రంలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యే అవకాశముందని టాక్ నడుస్తోంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత రేసింగ్‌పై దృష్టి పెట్టిన అజిత్, అదే చిత్ర దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తో మరోసారి చేతులు కలపబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో అజిత్‌కు సమానంగా బలమైన మహిళా పాత్ర ఉండేలా కథను డిజైన్ చేస్తున్నారని కోలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ పాత్ర కోసం శ్రీలీల పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ కాంబినేషన్ కుదిరితే, శ్రీలీల కెరీర్‌లో ఇది కీలక మైలురాయిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ సోషల్ మీడియాలో అజిత్--శ్రీలీల కాంబినేషన్‌పై చర్చలు జోరుగా సాగుతున్నాయి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com